R.No.M3152. Estd. 1930.

జమీన్ రైతు

THE ZAMIN RYOT

A TELUGU NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)

సంపుటం 16 సంచిక 5 | శుక్రవారం - 26-1-45 - నెల్లూరు. | వెల 0-1-0.

కపడ్దార్

పందులను చంపితే దుంప దెంపుతాన్

వెంకటగిరితాలూకా:

పారపోలు అంద్రిగిరోపుండు స్పెషల్‌గార్డు గారి చక్రవర్తిగారు. 4 రోజులక్రిందట పారపోలు రైతులు తంబిరెడ్డి వెంకురెడ్డి. పెట్లూరు బయ్యపురెడ్డి, కొడవలూరు బలరామయ్యగారల సమక్షంలో "పందులను వలలువేసి తరుముతున్నారట. కావున మహారాజ్ కుమార్‌గారు 4 వేలైనా ఖర్చుపెట్టి దుంప దెంపుతామని నాతో చెప్పినారు" అని బెదిరించినారట.

పైర్లను నాశనంచేసే పందులను తమ చేలల్లోకి వచ్చినా వాటిని ముట్టుకోగూడదని దురాయిబెరితే యిక రైతవేవారు పైరుపెట్టేదెట్లా? పండించేదెట్లా ఆలోచించండి? మీరేమన్నా చెప్పండి, నావాటికి వెంకటగిరి రైతుల జీవితంయమయాతనక్రింద కొచ్చిందండి,

—ఒక రైతు.

వెంకటగిరి - చిఱుతపులుల బాధ

వెంకటగిరి పల్లెల్లో చిఱుతపులులబాధ తీవ్రంగావుంది. పశుధనమంతా బలై పోతున్నది. జింకలు, పందులు, పైర్లను నాశనం చేయడం, చిఱుతపులులు పశుధనాన్ని సంహరించడం, ఎట్లానండి యిక పంటలు పండించేది?

—///—

ఒక తరువు

12-1-45 తేది మధ్యాహ్నం తిర్థంపాటికి ఉత్తరంగా 3 పర్లాంగులలో శనగపల్లి వెంకటసుబ్బయ్యగారి తరువు పెయ్య రు. 50 ల క్రియంచేయు దాన్ని చిఱుతపులి చంపింది.

12 తేది సా॥ ఒకకోడె

ఆసాయింత్రిం తిర్థంపాడుకు దక్షిణంగా నక్కా వెంచలయ్యగాలూకూ రు. 80 లు వెలచేయు ఒక కోడెదూడను చంపింది.

12 తేది సా॥ దున్నపోతు

పారోలు మస్తాన దున్నపోతును షుమారు రు. 65/- క్రియంచేయుదాన్ని వూరికి ½ మైలులో బసవడిచెరువుకు పడమరగా చంపివేసింది.

14 తేది దున్నపోతు

పారపోలుకు అరమైలులో 14 సా॥ యింటికి వస్తుండగా రు. 60 లు వెలచేయు కొడవలూరు బలరామయ్యగాలూకూ దున్నపోతును చంపింది,

15 తేది ఒక కోడె

తిర్థంపాటిలో 15 తేది పగలు 1 గంటకు జమేదారికంచెకు దక్షిణంగా, వూరికి అరఫర్లాంగులో మనిషి దగ్గరవుండి చూస్తుండగానే చప్పిడి యానాదిరెడ్డిగారి కోడెదూడను షుమారు రు. 100 ల క్రియం చేయుదాన్ని చంపివేసింది.

మహాదారుణం

చిఱుతపులులబాధ మహాదారుణంగావుంది. ఎస్టేటువారు రైతులమీదవుండే చలపాదితనంతో ఈచిఱుతపులులను వేటాడడంలేదు. దినదినం పశువులను విపరీతంగా బలిగొంటున్నవి. ఎవరూ దిక్కులేదు. తిర్థంపాడు, పారపోలుగ్రామాల పశువులు. మనుష్యులు భయపడిపోయివున్నారు. వ్యవసాయానికి ఆధారభూతమైన పశుధనంపోతే యిక రైతు ఏవిధంగా కోలుకోగలడు?

12, 14, 15 తేదుల్లోనే 5 పశువులు ఆహుతి అయినవి. ఈవిధంగా కొన్ని మాసాలనుండి చిఱుతపులుల స్వైరవిహారం జరుగుతున్నది.

రైతులవద్దవున్న తుపాకులన్నీ 1932 లోనే పీక్కున్నారు. అందువల్ల రైతులు నిస్సహాయులై కూర్చొన్నారు.

కావున తక్షణం జిల్లాఅధికారులు తోక్యంబుచ్చుకొని ఈచిఱుతపులుల సంహరించకుంటే వ్యవసాయమే సల్చిపోతుంది,

పందులు, జింకల బాధలతో పైర్ల సర్వనాశనం కావడం, చిఱుతపులులబాధతోపశుధనం నశించడం, ఇక వ్యవసాయం ఎట్లాచేయమంటారు చెప్పండి?

—పెట్లూరు గోవిందరెడ్డి.

౼౼ వెంకటగిరి వార్తలు ౼౼

వ్యవసాయాధికారిలేడు

వ్యవసాయకుల చాలారోజులుగా యిక్కడ మూతబడియున్నది. దాన్ని గూడూరు అగ్రికల్చరల్ డామానిస్ట్రేటరువరంగావుంది. కదుర్లు, పార, వగైరా వ్యవసాయానికి కావలసిన జనప సామానుకు రైతులు మహా బాధపడిపోతున్నారు. నెల్లూరు వెళ్ళి అడిగితే వారు యివ్వడంలేదు. గూడూరు వెళ్ళిఅడిగినావారూయివ్వడంలేదు. మా యాపీసేమో మూతబడుంది. ఇక గత్యంతరమేమి? పై అధికారులు తక్షణమే దర్యాప్తుచేసుకొని యిక్కడకు వెంటనే వ్యవసాయాధికారిని నియమించడం అవసరం.

—మావిలేకరి.

నేటి వెంకటగిరి పరిస్థితులు.

మనియార్డర్లు తిరగ్గొట్టారు.

వెంకటగిరి:— 22-1-45 —మా విలేఖరి.

కంచెపుల్లరులు నూటికి ముప్పయి రూపాయలు హెచ్చించగా, షుమారు 50 గ్రామాలవారు మేము కట్టలేమని చెప్పుకున్నారు. ఎస్టేటుద్యోగులు వినలేదు. పోనీ మామూలుమొత్తాలు చెల్లిస్తాము తర్వాత విషయాలు ఎస్టేటువారివద్దకు రైతులు వెళ్లి చెప్పుకుంటాము అని చెప్పినా మాకు వుత్తర్వులేదని కట్టుకోకుండా నిరాకరించారు. జమీందారుగారూళ్లో లేరు. మద్రాసు మకాంలోవున్నారు. అందువల్ల సదరు 50 గ్రామాల రైతులు తమ మామూలు కంచెపుల్లరి మొత్తాలను మనియార్డరుచేశారు. కాని ఎస్టేటుద్యోగులు కొన్నిరోజులుదాకా, తీసుకోకుండా సదరు మొత్తాలను వాపసుచేశారు.

రాయబారం

మహారాజ్ కుమార్‌గారు 17 తేది వెంకటగిరికి వచ్చారు. 10 రోజులు వారిదర్శనార్థం కాచుకొనియున్న రైతుప్రతినిధులగు కాశవరెడ్డిప్రభృతులు ఆసాయంత్రిం వారినిదర్శించి పరిస్థితులన్నీ తెలియపరచి రైతులంతావచ్చి తమతోమాట్లాడ దలచుకొన్నారని చెప్పిరి. అందుమీదట ధాన్యపుగ్రామాలగూర్చి కొన్ని నిరుపాయాలు తాముచేయ దలచుకొన్నట్లున్నూ తక్కినగ్రామాలవారు యిప్పుడు విధించినమేరకు సరుచుకోవలసినట్లున్నూ చెప్పినారట. అందుపై రైతుప్రతినిధులు వుండుకున్న బాధలన్నీచెపుతూ ఆయాగ్రామాల రైతుప్రతినిధులవచ్చి మాట్లాడుటకు అనుమతికోరిరి. 18 తేది రాఘవులునాయుడుద్వారా తేది నిర్ణయము తెలిపెదమనిరట. ఆతేది యింతవరకు నిర్ణయముకానందున రైతుల రాయబారం సాగలేదు. కాని యిప్పుడు వినడంలో మహారాజ్‌కుమార్‌గారు నెల్లూరువెళ్లి అధికార్లతో సంప్రతించి వచ్చిన తర్వాతగాని రైతులతో మాట్లాడరని తెలుస్తున్నది.

డిప్టీసూపరెంటురాక

ఈ పరిస్థితులు విచారించుటకు 18 తేదిన డిప్టీసూపరెంటుగారువచ్చారు. ఆరాత్రి మహారాజకుమార్‌గారితో సంప్రతించి, మరురోజు 18 తేది రైతుల పిలిపించిమాట్లాడిరి. రైతులుచెప్పుకొను యిబ్బందులన్నిటిని సావకాశంగావిని పైవారికి తెలిపెదననిరి. తిరుగా ఆసాయింత్రిం మహారాజ్‌కుమార్‌గారితో మాట్లాడి 20 తేది నెల్లూరువెళ్లిరి.

పందులబాధ

పైర్లను నాశనంచేయు జింకలు, పందులనుగూర్చి గూడూరు డిప్టికలెక్టరువారు వెంకటగిరి వచ్చినప్పుడు రైతులు చెప్పుకోగా. వాటిని చంపవచ్చునని వారు రైతులకుచెప్పిరి. అది మొదలు తమ పైర్లలోకివచ్చిన జింకలను, పందులను రైతులు అదిలించడం. పట్టుకొని వధించడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. కాని ఎస్టేటువారు యీవిషయంలో రైతులమీద తీవ్రదర్య జరుపుతామని రైతులను అక్కడక్కడా బెదిరిస్తున్నట్లు వార్తలొస్తున్నవి. కాని వాటిని సంహరించకుంటే పైర్లుపెట్టిగూడా లాభంలేదు. అధికాహారోత్పత్తికేగాదు, అసలు ఆహారోత్పత్తికే భంగమేర్పడుతుంది.

లోకాభిరామాయణం

— చుండి జగన్నాథం. —

మునిసిపల్ నేర్వగరాని విద్యగలదే ముద్దార నేర్పించినన్:

బాలికలవిద్యలో మహోత్కృష్టమైన సేవను అంధ్రమహిళామణులు చేసినారు. వీరిలో శ్రీమతి పొణకా కనకమ్మగారిది అగ్రతాంబూలం. సరోజినీదేవి సమక్షంలో జరిగిన చెన్నపట్నంసభలో ఆమె చెప్పినట్లు విద్య జాతీయంగా వుండవలెను.

అంతేగాక, నామనవి, విద్య బాలికలకు ఉపకరించవలెను. బాలికలకేగాక ముదితలకూ విద్యాగంధంకావలెను. దీనికి మార్గమేమి? వయోజన విద్యావిధానాన్ని విశాలవ్యాప్తంచేసి. మహిళామండలికి దానిని ఉపకరింపచేయవలెను. స్థానిక మహిళాసభలు, పట్నవాసాలతో పని ఆరంభించవచ్చును. ఆయా వార్డులలోని మున్సిపల్ రీడింగ్ రూములలోనో, ఎలిమెంటరీ పాఠశాల ఆవరణంలోనో, అక్కడ స్త్రీలను ప్రోగుచేయించి, వారికి అనేక విషయములను గురించి తెలిపినవారు లోకజ్ఞానం కలగచేయవచ్చును. అక్షరాలు నేర్పించడంకంటె ఇది ప్రధానమైనవిషయం

కాంగ్రెస్ ఉద్యమంబయల్దేరినతర్వాత వ్యాప్తమైన వయోజనవిద్య ఎంత గొప్పదో గమనించండి, అయితే నా స్త్రీలోకానికి అవగింజలో అర్ధభాగం అతికిందో లేదో? కాంగ్రెస్ గొప్పదనీ, గాంధి మహాత్ముడనీ మినహా మరోముక్క మిగిలి ఎంతమంది మన తల్లులకు, అక్కచెల్లెండ్రకు తెలుసునో నాకు తెలియదు.

ఆఫీసర్ల పెండ్లాలకు, విద్యాధికులకు ఇతరమహిళామణులకు కొందరికి కాలక్షేపానికి ఉపకరించే మహిళాసభలుకాదు మనకు కావలసింది. పురుషుల దీట్లనేకలారి, (మధ్యేమధ్యే పానీయం సమర్పయామి అంటూ అందరూ కాదులెండి, కొందరు కొన్నివేళల) వృథాకాలక్షేపంచేసే క్లబ్బులకు ప్రత్యామ్నాయాలు మనకక్కరలేదు. సామాన్య గృహిణులందరికీ విద్యాబోధకం కాగల మహిళాసభల అవసరం ఎంతైనావున్నది.

శక్తిస్వరూపిణి దుర్గ పూనుకుంటే ఇదెంతలోపని!

ఒక యుక్తరాష్ట్రంలో, వూరికొక ప్రాథమిక విద్యాలయభవనం, క్రీడాస్థలం, గ్రామగ్రంథాలయం ఉపాధ్యాయులు నివసించుటకు క్వార్టర్సు, ఈవిధంగా నూరు గ్రామాలలో నిర్మించుటకు కాన్పూరుజిల్లా ధనికుడు శ్రీ లాలా కమలపతిగారు పూనుకొన్నారు. భవనాలు నిర్మించి వాటిని జిల్లాబోర్డువారిపరం చేస్తారట. ఈస్కీము కొనసాగించేందుకు ట్రస్టీలనుగూడ నియమించారు. కాని తనప్లాను కొనసాగకముందె కమలపతి మరణించారు. ట్రస్టీలు ఆస్కీముప్రకారం 11 గ్రామాలలో విద్యాలయాలు నిర్మించారు. ఇంతలో గృహనిర్మాణ పరికరాలకు కరువు వచ్చినందున గృహనిర్మాణ కార్యక్రమం వాయిదాపడింది. మంచి రోజులురాగానే కమలపతి ఆశయం యీడేరుస్తారు.

ధనికులు యీవిధంగా తమ ధనాన్ని ప్రాథమిక విద్యావ్యాప్తికే సద్వినియోగపరచుట అభినందనీయం. మన ఆంధ్రరాష్ట్రంలోనూ ఎందరో ధనికులు, జమీందారులువున్నారు. దబ్బు పుష్కలంగావున్న యీ సమయంలో, వారుగూడ యిలాంటి సత్కార్యం చేయించడం మంచిదని, ప్రజోపయోగ కారియని మా మనవి.

*

స్వామి శ్రద్ధానంద జుమామసీదులో (ఢిల్లీలో) దేశభక్తి ప్రబోధం గావిస్తూ బ్రహ్మాండమైన పౌరసభలో ఉపన్యసించెను. —జవహర్‌లాల్ నెహ్రూ,

అవి వానకోళ్ళ ఉపరేషను, ఖిలాఫత్ దినాలు. మళ్లీ అటువంటిరోజులు వస్తవా వస్తవి. శ్యామప్రసాద ముఖర్జీ నాయకత్వం హిందూమహాసభకు స్థిరంగా వుంటే, అభినవ సయ్యద్ అహ్మద్‌ఖాఁ (పూర్వభాగం) లేక మౌలానా మహమ్మదాలీ (పూర్వభాగం) ఎవరైనా ఉద్భవించి ముస్లింలీగును నడిపిస్తే, లేక జిన్నాసాహెబ్ ప్రస్తుతమైలిని సంపూర్ణంగా జాతీయవాదానికి సానుకూలమైతే.

"హిందూముస్లిం.

నెల్లూరు ముచ్చట్లు

— విమర్శకుడు —

స్టేట్ కౌన్సిల్ ఎన్నిక

గతవంచికలో వి పూహాగానంలో కొన్ని మార్పులు కనిపించినవి. ఆ వివరం:

తాలూకా	మొత్తం ఓట్లు	కాంగ్రెసుకు వచ్చినవి.
నెల్లూరు టవును	37	32
నెల్లూరు తా॥	42	21
కోవూరు	36	18
కావలి	7	1
గూడూరు	14	7
కందుకూరు	12	6
కనిగిరి	3	2
దర్శి	1	1
ఆత్మకూరు	8	3
రాపూరు	2	1
వెంకటగిరి	5	1
సూళ్లూరుపేట	2	1
చనిపోయినవారు	3	—
కుల్లు	172	94

నెల్లూరు, కోవూరు, గూడూరు తాలూకాలు చని చేయక చెల్లిన్నవి. కందుకూరు డివిజను యువకులు బాగా పనిచేశారు. వారి 15 లో 8 కాంగ్రెసుకు వచ్చినవి. వైశ్యులఓట్లు స్వకులాభిమానంగూడా వీరి ఏ ఒకటిరెండోతప్ప తక్కినవన్నీ కాంగ్రెసుకే వచ్చినవి. గోపాలయ్య పూర్వోవుంటే యింత అన్యాయం జరగదు. ఎట్లయితేనేం కాంగ్రెసుకు మెజార్టీతేంది. జిల్లాలలో ఒక రాజమంద్రితప్పితే రాష్ట్రం అంతటా కాంగ్రెసుదే మెజారిటీ. ఒక్క విషయానికి మాత్రం విచారపడవలసినట్లుంది. ఈ జిల్లాఓటర్లలో ముందు వలానావారు చూచారుకాబట్టి వారికివ్వాగానం చేశామని చెప్పేవారిసంఖ్య హెచ్చుగా కనిపించింది. స్టేటుకౌన్సిలు ఓటర్లనే ఘరానాదార్లే యీ కూత కలవిస్తే తక్కిన నామినిషాని లేనివారిమాట యిక చెప్పేదేముంది?

అధికారవర్గం

పోలీసు సూపరెంటు ఎ. ఇ. డి. ఫ్రెడ్రిక్‌గారిని మలబారు స్పెషల్‌పోలీసు ఉపనాయకునిగా నియమించారు. వీరికి బదులు. యస్. బాలకృష్ణంశెట్టిగారిని యిక్కడకు వేశారు. ఫ్రెడ్రిక్‌గారు ఫిబ్రవరి 13వ తేది వెళ్లతారట.

జిల్లా ఎక్సైజ్ ఆఫీసరు వీరన్నాచారిగారు చాలామంచివారు. స్ట్రిక్టుఆఫీసరు, మదమనూరువారు తమ్ము సన్మానించి వెండి కాస్కెట్ బహూకరిస్తే ప్రభుత్వానుమతి లేనిదే నేనుతీసుకోనన్నాఅని తిరస్కరించారుగూడ. సింపిల్‌సిటీ, అధికారగర్వంలేక అందరితో కలిసిమెలిసి నమ్రతతో తన పనికి లోటు లేకుండా వుంటారు. యివన్నీ సరే: జిల్లాలో బ్లాక్ మార్కెట్టున్నదనీ, ఇతర విమర్శలువస్తే వాటికి ఉలుకిపడితే ఎట్లా? వాటినిరూపుమాపడానికి తామూ, పబ్లికు ప్రయత్నించాలెగాని విచారపడితే లాభమేమి? తన లోటు ఏమాత్రం లేదనేది ముమ్మాటికి నిజం. యితరజిల్లాలకంటే యీజిల్లా ఎంతో మేలుగూడా. తన పాలనలో యింకా లోటుపాట్లు ఏమున్నవా అని వాంఛించాలెగాని జనరల్ విమర్శలకు ఉలికిపడితే లాభంలేదుసుమా!

శ్యాంప్రసాద్ రాడు

అఖిలభారత హిందూమహాసభాధ్యక్షులు శ్యాంప్రసాదముఖర్జీగారురారు.

అఖిలభారత ముస్లింలీగ్ సెక్రిటరి లియాకతాలీఖాన్‌గారు 28 తేదిన వస్తారు

దువ్వూరు గలాటా

హిందూ మహమ్మదీయులకు 21 తేది గలాటా జరిగింది. 6 గురు హిందువులకు దెబ్బలు. యిద్దరు మహమ్మదీయులను ఆరెస్టు చేశారట. బుచ్చిరెడ్డిపాళెం బస్‌స్టాండువద్ద దువ్వూరు నాయకుడు కూరపాటి రమణయ్యను మహమ్మదీయులు రాళ్లతో కొట్టారట. మేనకూరు వీరరాఘవరెడ్డిగారు వదుదు బాటుచేశారు.

రేషనింగ్

గోధుమలు గత 21 తేది ఆదివారమునుండి రేషన్లో యినిమిదోవంతు ప్రవేశపెట్టారు. క్రయం సేరు 1కి 0–3–2 అ. అంటే రూపాయకు 5 శేర్లన్న మాట. వరిపిండి, ఏతే ఆహారంగా పాటకొనక్కపోయ్యే పాటకపుజనం చాలాబాధపడుతున్నారు. అసలు పావుసేరు రేషనే చాలదంటేరు. దానిలో కొంత గోధుమలయిచ్చేవరకు దాన్ని ఏమిచేయడానికిలేక చాలా బాధపడుతున్నారు. వారివిషయం ప్రత్యేక ఆలోచన చేయకుంటేకష్టం. రేషను నిర్ణయంలో గోధుమలు హెచ్చుకావాలంటే యిస్తారుగాని. బియ్యం హెచ్చుకావాలంటేయివ్వరు.

నాయుడుపాళెం. దువ్వూరు బాలకోటయ్య (తాతా చార్యులవారి గుమాస్తా) పర్మిట్‌లేకుండా బియ్యం తెచ్చాడని నెల్లూరు సబ్‌మేజస్ట్రేటు 3 మాసాలశిక్ష వంద రూపాయలు జుల్మానా విధించారు. అప్పీలు చేశారు. బెయిల్‌మీద విడుదలచేశారు. ఇంతా ఆ బియ్యానికి పర్మిటు తర్వాత వచ్చిందట.

కుడితిపల్లె ఖూనీ

మనుబోలుస్టేషను దగ్గరవుంటే కుడితిపల్లె వాస్తవ్యుడు యర్రగొల్ల కులస్తుడు గుండెబోయిన వెంకయ్యను గత 21 తేది రాత్రి 8 గంటలప్పుడు మనుబోలుకు ఉత్తరంగా కొత్తగానిర్మించే బ్రిడ్జి సమీపంలో పొడిచి చంపారు. ఇతను రైల్వేకూలి బ్రిడ్జి వద్దకు రాత్రి కాపుదారికి పోతుండగా యీ హత్య జరిగింది. రెండవపక్షంలో మాలకులస్తుడు వన్నం చినవెంకటసుబ్బయ్య కొడుక్కుగూడా కత్తిపోట్లు ఆసుపత్రిలోవున్నాడు. ఇంతకుముందు ఆ గ్రామంలో గొల్లలకు, మాలలకువున్న పార్టీల సందర్భవగలో యీహత్య జరిగిందంటారు. ఈ సందర్భంలో యర్రగొల్ల (1) పెదిదెర్ల వెంకయ్యను, మాలలు (2) వన్నం నారిగాడు (3) వన్నం చిన వెంకటసుబ్బడు, యీముగ్గుర్ని ఆరెస్టు చేశారు.

స్వతంత్రదినం నిషేధం

జనవరి 26 తేది స్వతంత్రదిన సందర్భంలో జిల్లాలో ఎక్కడా సభలు, ఉత్సవాలు, పతాకారోహణాలు, స్వాతంత్ర్యప్రమాణ పఠనాలూ ఏమీ జరగకూడదని జిల్లామేజస్ట్రేటు దేశరక్షణ నిబంధనల క్రింద నిషేధించారు. ఈ వుత్తర్వు 25, 26, 27 తేదులకు వర్తిస్తుంది. ఈనోటీసు వెన్నెలకంటి రాఘవయ్య, ముత్తరాజు గోపాలు, మన్నేపల్లి హనుమంతరావుగార్లకు జారీచేసి 24 తేది టవునులో టాం టాం వేశారు.

లాకాలేజి

నెల్లూర్లో లాకాలేజీ పెట్టుటను గూర్చి ఆలోచనలోవున్నది. ఇక్కడైనయెడల దత్తమండలాలకు, చిత్తూరువారికి, మద్రాసువారికి అందుబాటులో వుంటుంది. ఏదివచ్చినా సర్కారుల దత్తమండలాల ప్రసక్తేగాని నెల్లూరుప్రసక్తి యేమీ వుండదు. ఈ లా కాలేజీ అయినా యిక్కడ స్థాపించడం మంచిది. ఉత్తరాదిఅయినయెడల దత్తమండలాలవారు ఆక్షేపిస్తారు. నెల్లూరైతే అందరికి మధ్యలో వుంటుంది. సాంబారులనుగూడ మనం ఆహ్వానించవచ్చును.

పోస్టుర‌న్నర్‌కు బహూకృతి

40 సం॥లు ప్రశంసగా సేవచేసినందుకు యింపీరియల్ సర్వీసు బంగారుపతాకాన్ని పొందిన కేశవరపు రాఘవులు గౌరవార్థంనెల్లూరు పోస్టుమెన్ యూనియన్‌వారిచేత 11 తేది సభజరిగినది. పలువురు మాట్లాడిరి. రాఘవుల సేవను ప్రశంసించిరి.

బలిజసంఘంవారి పండిత సన్మానం

"పండిత. పామరుల దరమ పరమ సత్యగమ్యానికి సుగమ పథికులతేయు". సరస్వతీమూర్తి శ్రీ పండిత సోముల అప్పారావుగారికి నెల్లూరు బలిజబృందము జనవరి 21 తేదిన పురమందిరంలో సన్మానపత్రం సమర్పించింది. సన్మానసభకు శ్రీ తులసీదాస్‌నాయుడు (సబ్‌జడ్జి)గారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు గా. హనుమచ్ఛాస్త్రి. గో. చంద్రమౌళీశ్వరశాస్త్రి, 'హాలికుడు' గారలు ప్రసంగించారు.

సన్మానం జమాఖర్చులు:- 861 రూ. వసూలు. అందులో ఖర్చులు 202 రూ. పోను మిగతా 659 రూప్యములు పండితులకు సమర్పించిరి.

> **జమీన్‌రైతు సహాయసంపాదకుల అరెస్టు విడుదల**
>
> జమీన్‌రైతు సహాయసంపాదకులైన కె. యల్. నిన్నాగారిని 26 తేది ఉదయం 6 గం. లకు నిద్రలేపి వారి యింటివద్దనుండి ఇద్దరు పోలీసులవాళ్లు టవునుపోలీసుస్టేషనుకు తీసుకవెళ్ళిరి.
>
> తర్వాత ఉ. 7 గం.కు ఆఫీసుకు వస్తుండగా యండి జగన్నాథంగారినిగూడా మధ్యదారిలో అరెస్టుచేసి తీసుకవెళ్లిరి.
>
> నిన్నాగారు 4 దినాలుగా జ్వరంతో బాధపడుతూ ఆహారంగూడా ఏమీతీసుకోవడంలేదు.
>
> తరిమిలాన శ్రీయుతులు ఎ. సంజీవరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సుందరరాజన్, ఏ శ్రీరాములుగార్లనుగూడా అరెస్టుచేశారు. మధ్యాహ్నం 12 గంటలకు అందర్నీ విడిపించారు.

సంస్కరణ వివాహం

చెర్లోపల్లి వాస్తవ్యులు శ్రీ పేరెళ్ల రోశయ్యగుప్తగారికి నెల్లూరు పెద్దాస్పత్రి అసిస్టెంటు సర్జన్ పొట్టి రంగయ్యగుప్తగారి మరదలు సౌ॥ వెంకటలక్ష్మమ్మ పిర్చి రిక్రైస్టు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంఘ సంస్కర్త శ్రీ పి.యస్. గుప్తగారి స్వగృహంలో 24 వ తేదీన సంస్కరణ వివాహం జరిగింది. పలువురు బంధుమిత్రాదులు విచ్చేశారు. కాని ఇటువంటి వివాహాలు ఇంకా సామాన్యంకావాలె. ఇది సంస్కరణకుబదులు సామాన్య వివాహమైపోవాలె.

విసర్జన

త్యాగూర్ కల్చరల్ లీగ్ నటబృందం 'విసర్జన' ను (నెల్లూరు పురమందిరాన 20 తేదిన) చక్కగా ప్రదర్శించింది. [ఇది కవిరాజు త్రి. రామస్వామిగారి బూచీ బంగాళీ రూపాంతరం. కథ వస్తువులో భేదం కలదు కాని వెంటి పీఠికోర ఒకటే. 1. జయరాజ్ 2. సుదర్శనం 3. విశ్వనాథ్ మున్నగు నటకులందరూ బాగా అభినయించారు. కుమారస్వామి మేకప్, మాధరన్ రంగస్థల నిర్మాణం ప్రశంసనీయం.

అధ్యక్షం వహించిన మిస్టర్ ఎ. ఇ. డి. ఫ్రెడరిక్ (యం. ఏ. జిల్లా పోలీసుసూపరెంటెండెంటు) 'జాతీయకవి' టాగూరును. ఆయన కవితా విశేషములను పొగడి, చక్కని సంగ్రహోపన్యాసం యిచ్చారు.

గిడుగా? పిడుగా?

స్వర్గీయ గిడుగు రామమూర్తిపంతుల సంస్మరణ నెల్లూరు సంస్కృతకళాశాలలో జనవరి 22 తేదీన జరిగింది. వాణీప్రసాదశాస్త్రిగారు సభ కధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఉమామహేశ్వరరావు, రంగారావు, కృష్ణమూర్తిగారలు 'గిడుగా. పిడుగా? అనిపించుకున్న ప్రతిభాశాలి రామమూర్తిగారి వ్యావహారిక భాషాసేవను కీర్తించారు.

అవీ-ఇవీ

రాజాగారి కళాశాలలో యథాప్రకారంగా స్వాతంత్ర్యదిన సందర్భంలో సభ జరిగింది. ప్రిన్సిపాల్ కె. సచ్చిదానందపిళ్లెగారు సభాధ్యక్షత వహించారు. పి. సి. అలెగ్జాండర్, గుర్రం సుబ్బరామయ్య. విద్యార్థులు, శివప్రసాద్, గొమర్టిన్, దేవదాసం, విద్యార్థిని శ్రీమతి తిలకమ్మగారలు మాట్లాడిరి.

....

"దుమ్మే దుమ్మంత దుర్గతి"

రాబొయ్యే పడమటగాలి దుమ్మోవకమనార్థం కాబోలు. టవునుహాలుప్రాంతం ట్రంకురోడ్డుమీద కావలసినంత యర్రదుమ్మును పోసినారు. ఏమి తెలివండీ:! 'తెలివి ఒకరిసొమ్మా' సెనలగురమ్మా"

....

"గొర్రెను తినేవాడు పోతే బర్రెను తినేవాడు వస్తాడు"

చండాల కార్యక్రమ శమనోపనార్థం ప్రిన్సిపల్ సబ్ జడ్జికోర్టు బెంచిక్లార్కు గొర్రె శేషయ్యను లార్జీ స్పర్ చేశారు. (కొరవ 7 పేజిలో)

....

కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు, మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్య మొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకము నగు ఈవాసన ద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందము నొందుడు

సువాసన నొసగుటయందు అసమాన ఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీ వాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేరుమాలుపై చల్లుకొనినచో చుట్టుప్రక్కలనెల్ల ఘుమ ఘుమ మనోహర వాసనను వెదజల్లును.

శుభ్రమైన అత్యుత్తమమైన సబ్బులు.

సోల్‌ఏజంట్లు: ఆంగ్లో - ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ, బొంబాయి, 2.

జర్నలిస్టుల ప్రణాళిక

—నేషనల్ హెరాల్డ్—
శ్రీ కోటంరాజు రామారావు

జర్నలిస్టుల ప్రణాళిక అనబడే డాక్యుమెంటు లాహోరులో సమావేశమైన అఖిలభారత పత్రికా సంపాదకుల స్థాయిసంఘంవారు పత్రిక యజమానులకు సిఫార్సుచేశారు. దానిమీద తర్జనభర్జనలన్నీ జరిగాయి. ఇక అది జనరల్ బాడీ ముందుకురావాల్సివుంది. ఈ జనరల్ బాడీ ప్రొప్రయిటర్లవల్లనే పక్షపాతం కల్గివుంటుందనవచ్చు. మొత్తానికి ఈ ప్రణాళికను ఉన్నదున్నట్లుగాగానీ, కొన్ని మార్పులతోగానీ, కలకత్తాలో సమావేశముకానున్న అఖిలభారత పత్రికాసంపాదకమహాసభవారు శాసనంచేయనున్నారు. అసభలో "వర్కింగ్ జర్నలిస్టులు" మైనారిటీలోనేవుంటారు. వారు ఆరంభంలోనే అక్కడ తమ హక్కులకొరకు పోరాటం సల్పకపోతే, మహాపచారంచేసుకున్నవారౌతారు. ఎవరో ఒకరిద్దరు "మహాసభ ఆశయాలలో జర్నలిస్టులకు న్యాయంకల్గించుట అనేది లేనేలేదు" అని సాంకేతికమైన పేచీతెచ్చినా, మొత్తానికి మహాసభలో "ఆ జర్నలిస్టులప్రణాళిక" చర్చకుమాత్రం వస్తుంది. ఈ సమస్యమీద సంపాదకమహాసభలో ప్రతికూలవచ్చినా అదీమంచిదే; అందులకు చింతిల్లపనిలేదు. వర్కింగ్ జర్నలిస్టులు మహాసభలో పలుకుబడిని సంపాదించుకోవాలి. మహాసభనే తమదిగానే చేసుకోవాలి. ప్రొప్రయిటర్ల ఆటంకములు దాటరానివిగాయుండి, మహాసభ ప్రొప్రయిటర్లచేతుల్లోకి పోయినపుడు యికదాన్ని వర్కింగ్ జర్నలిస్టులు బాయ్‌కాట్ చేయవలసిందే. మరోమార్గంలేదు.

కలకత్తాలో మహాసభకు ఒకటి రెండు రోజులు ముందుగనే మహాసభలోని వర్కింగ్ జర్నలిస్టు ప్రతినిధులందరు సమావేశమై సభలో తాము అనుసంచరించు కార్యాచరణ విధానమును ఖచ్చితంగా తేల్చుకొని "ఐక్యసంఘటన" ప్రదర్శించి విషయంలో ఒక నిర్ణయానికి రావటంమంచిదని నా సూచన. వారందరుకలసి ఏకాభిప్రాయులై చేసుకున్న నిర్ణయాలు మహాసభలో అంగీకరింపబడనిచో ఆ మహాసభనే బాయికాట్‌చేసి, తమ నిర్ణయాలు అమలుజరుగుటకై ఆందోళనచేయు తమ ప్రత్యేక సంఘమును నెలకొల్పుకోవాలి. వీరికి ప్రజాసామాన్యంపు సానుభూతి, సహాయమువుండుండి. పత్రిక యజమానులు యిరోజుల్లో అధికలాభాలు సంపాదిస్తున్నారని ప్రజలకు బాగాతెలుసు. జర్నలిస్టుల అదృష్టం కొద్దీ యీరోజుల్లో వారికొరకు యెన్నో ఉద్యోగాలు యెదురుచూస్తున్నాయిగూడ. రైల్వే పబ్లిసిటీ, ప్రభుత్వ పబ్లిసిటీ, కమర్షియల్ సినిమా పబ్లిసిటీ, ఇత్యాది ప్రచురణా ఉద్యోగాలు జర్నలిస్టులకై నిరీక్షిస్తున్నాయి. మన ప్రజలకు మంచి పక్ష పత్రికలు కావాలి. ఎక్కువ జీతంవచ్చే జర్నలిస్టులే అట్టి పత్రికలను తయారు చేయగలరుగదామరి?

ప్రొప్రయిటర్ల విషయానికి వద్దాం. వారిలోనూ కొందరు మంచివారున్నారని స్వానుభవంవల్ల తెలుసుకోగల్గాను. జర్నలిస్టులకు తక్కువ జీతాలు యివ్వడంద్వారా, ఖర్చులుతగ్గించుకొని మంచిపత్రికలతో పోటీకి నిలచే సైతురిని, జర్నలిజమంటే సద్భావంగల ప్రొప్రయిటర్లు గర్హిస్తారు. వారు మంచి జీతాలుయిచ్చి మంచి జర్నలిస్టులను చేర్చుకొని, తమపత్రికను ఉత్తమపత్రికగా చేయుటద్వారా, యితరపత్రికలతో పోటీపడాలనే ఆశిస్తారు. కాబట్టి వర్కింగ్ జర్నలిస్టులు కలకత్తాలో తీసుకరానున్న సమస్యమీద ప్రొప్రయిటర్లు అందరుగూడ ఒకే అభిప్రాయంమీదవుంటారని నేననుకోను. వారిలోనూ చీలికవస్తుంది.

ఆంగ్లో-యిండియన్ పత్రికాయజమానులు, భారతీయయజమానులకన్నా అధికంగానే జీతాలు ఇస్తుంటారు. కొన్ని ఆంగ్లో-ఇండియన్ పెద్దపత్రికలు స్థాయీసంఘంవారి ప్రణాళికలో సూచించబడిన దానికన్న అధికంగానే జీతాలిస్తున్నాయిగూడా. కాబట్టి స్థాయీసంఘంవారి శిఫార్సులు భారతీయయజమానుల ఆంగ్ల, దేశభాషాపత్రికలకే సామాన్యంగా అన్వయిస్తాయి. వర్కింగ్ జర్నలిస్టులు జీతాలవిషయంలో పోరాటం సల్పాలంటే, దేశభాషా జర్నలిస్టుల జీతాలను పెంచుటకు ప్రయత్నించి, వారినిగూడ తమతో కలుపుకోవాలిసుమా! ఆవారుమాత్రమే అతి స్వల్పజీతాలనిచ్చు భారతీయుల ఆంగ్లపత్రికలలో జీతాలు అధికంచేసుకొనుటకు, స్థాయిసంఘంవారి శిఫార్సులలో చాలామార్పులు తేవటానికివీలౌతుంది. అంతేగాక స్థాయీసంఘంవారు తమప్రణాళికలో కొన్ని కారణములవల్ల వదలివేసిన యితర అనేకసంశములను కలుపుటగూడ అపుడు సాధ్యమౌతుంది.

"వర్కింగ్ జర్నలిస్టు ప్రతినిధులు మహాసభలో ఏమిచేయాలి" అనే విషయమై ఒకఖచ్చితమైన నిర్ణయముకువచ్చి, మహాసభలోకి వెళ్లటంకన్నా తెలివిగలపని మరొకటిలేదు. (సశేషం.)

నెల్లూరు ప్రయాణము - 3

—భైరవరసు హనుమంతరావు

—□—

కొత్త కొత్త అగ్రహారాలకు విద్యుచ్ఛక్తిని, కొళాయివసతులను కలుగజేయుటకు యుద్ధంవల్ల పరికరాలు దొరకవు. నిజమే యుద్ధానంతరమైనా వానిని ఏర్పాటుచేయటానికి మునిసిపాలిటీవారేమైన ఆలోచించినారా? యుద్ధారంభమునకు పూర్వమేర్పడిన వీధులలో, అగ్రహారాలలో ఏల ఈ వసతులను కల్పించియుంతరాదు? పలుకుబడిగల న్యాయవాదులు, అధ్యాపకులు, ఇతరులుండియు ఈ ప్రదేశాలలో కొఱతయుంటటం ఆశ్చర్యంగానే ఉండినది.

స్టోన్‌హౌస్‌పేటనుండి పురమందిరమునకుగాని రైలురోడ్డుకు సమీపానవుండే వీధులకు వెళ్లడానికి రైలురోడ్డుకు ప్రక్కగానే ఒక రస్తాలేదు. ఏల నిర్మించియుండరాదు? ఎంతకాలము అనవసర దూరం నడువవలెను?

ట్రంకురోడ్డున బజారు బాగా పెరిగిపోయింది. కాని దుకాణాల ఏర్పాటులలోగూడ సరియైనపద్ధతి సరిగ కన్పింపలేదు. సరియై బజారును ట్రంకురోడ్డునో, లేక కో ఆపరేటివు బ్యాంకుకు సమీపంగానో ఏర్పాటుచేస్తే ఆ పరిసరాలలో నివసించేవారికి అనుకూలంగా ఉంటుంది. ఆ బజారులో అన్నివస్తువులు దొరికేలాగున యేర్పాటుచేయవలెను. ఈవిషయమై మునిసిపాలిటీవారును సంఘసేవయందు అభిరుచిగల ధనవంతులెవరైనా. కంట్రాక్టరులు. పూనుకోవాలి.

ట్రంకురోడ్డుకు పడమట. పెద్ద చిన్న బజారుల మధ్య సరియైన ఉద్యానవనం ఉన్నట్లులేదు. పగలూ సాయంకాలం ప్రజలు, ముఖ్యంగా పిల్లలువెళ్లి శుభ్రమైన ప్రాణవాయువును పీల్చటానికి తో ట లు. (పార్కులు) అవసరం. నగరంలో ఉన్నాయిగాని తోటలు వానినింకా ఆకర్షవంతములుగా చెయ్యాల్సి ఉంటుంది.

మోటారుకారులు, గుర్రపుబండ్లూ తిరిగేరస్తాలు చాల బాగుగాఉన్నాయి. ఇతర నగరాల అన్నిట్లో రస్తాలు ఇంతశుభ్రంగా ఉండవు. కాని నిరుపేదలు నివసించే ప్రదేశాలు అంత శుభ్రంగా కన్పించడంలేదు. కొత్తకాలవ ఒడ్డునవుండే ఒక పినాదిపాళెమునకు మిత్రులు వెన్నెలకంటి రాఘవయ్యగారితో కలసి వెళ్ళేను. స్టోన్‌హౌసుపేట దారిలో ఏనాదులు వారివారి కుటీరాలను శుభ్రంగా ఉంచుకొన్నారు. చిన్నచిన్న కూరలతోటలను ముచ్చటగా అభివృద్ధిచేసికొన్నారు. కాని అక్కడక్కడ అసహ్యాకరములగు, అనారోగ్యకరములూనగు దృశ్యాలు ఉండినాయి. ఆ పాళెముతో కమ్మరివసకై కొంతపోటు నెందుకీయవలసివచ్చిందో తెలిసిందికాదు. భాగ్యవంతులే నివసించుచుండిన, మునిసిపాలిటీవారుగాని, పి. డబ్ల్యు. డి. వారుగాని ఈమోస్తరు స్థలాన్ని ఇస్తారా? సుబేదారుపేటలో కొన్నివీధులుగూడ సంతృప్తిని కలిగించేవిగ నుండలేదు.

బొంబాయి, జనవరి 12.

నెల్లూరు, గూడూరు, వెంకటగిరి వంటి రైలుస్టేషనులలో బాటసారులు టిక్కెట్టుకొని, రైలుపై చేరియుండేటప్పుడు కూర్చుందామంటే బల్లలులేవు. ఎంతసేపైనా నిలుచుండవలసిందే. ఈ ఒక్కొక్క రైల్వే స్టేషను ప్లాట్‌ఫారంపైన ఒక ఇరుపైబల్లల వేలయుండరాదో తెలియకున్నది. ప్రజలు రైళ్ళలోధర్మానికి ప్రయాణం చేస్తున్నారా? ఈ విషయమై రైల్వే వారికి తగినబుద్ధి గరుగజేయవలసియుండును.

యం. ఎస్. ఎం. రైల్వేలో మన ఆంధ్రులు చాల తక్కువమంది ఉద్యోగాలలోనున్నారు. ఉన్నా వారికి పలుకుబడియున్నట్లులేదు. మన నెల్లూరు, కడప జిల్లాలలో రైల్వేస్టేషనుల వద్ద స్టేషను పేరును తమిళభాషలో ఎందుకు వ్రాయవలెనో తెలియకున్నది. ఆంగ్లము, రాజభాష తప్పదు. తెలుగు జిల్లాభాష. మన తెలుగువారిని హేళనచేయటానికా యీ తమిళభాషకుగూడ ప్రాముఖ్యత నొసంగటం? మరి యే తమిళజిల్లాలోని స్టేషనుపైనగాని పేరు తెలుగులో నుండా? మద్రాసునగరం మన ఆంధ్రదేశ ముఖ్యపట్టణమని ఆంధ్రమహాసభవారు నిశ్చయించిరి. కాని అక్కడి స్టేషనులోగూడ తెలుగు అక్షరాలు కన్పింపవు గదా? మనం ఊరకేఉంటే ఇట్టి అన్యాయాలు ఇంకా ఎన్నో జరగకుండా ఉంటాయా?

గాంధి సోషలిస్టా?

—యం. ఆర్. మసానీ

గాంధితత్వాన్ని దాంతవాలాగారు ఇంకా ఈ విధంగావివులీకరిస్తున్నారు: "గాంధి విధానం ప్రకారం ట్రస్టీలను తొలగించివేయడం ప్రభుత్వంద్వారాకంటె సంఘబలిమిద్వారానే సాధ్యమైనంతవరకు జరుగుతుంది. వెంటనే పాంత్లను అణచివేసేపద్ధతి ద్వారానైనా శీఘ్రతరంగా ఫలితంచేకూరదని సోవియట్ రష్యాలోని సోషలిస్ట్ పరిశోధన ఫలితం తెలియజేస్తున్నది. విప్లవానంతరం 20 సంవత్సరాలకు 1989 వరకు, విధ్వంసకచర్యలు, విద్రోహచర్యలు జరుగుతుంటూనే వుండినవి.

"గాంధి అహింసావాది గనక ప్రభుత్వంద్వారాకంటె సంఘబలిమిద్వారా కార్యం చేకూరవలెనని పట్టుదలగలిగివుంటాడు. ఐతే అధికారం హస్తగతమైనతర్వాత మొదటమొదట ప్రభుత్వం బాగా బలాయించవలెనని, క్రమేణా అది క్షీణించిపోతుందని, అందుచేత ప్రభుత్వాధికారాన్ని క్రోడీకరణపటం ఆవశ్యకమని ఎరగని విచిత్రతత్వమని దీనికి అత్యంతరంచెప్పేవారున్నారు. అంతేగాక ఈ సమస్య కడపట వివారణ చేయుంకాని మొదటకాదని అంటారు. ఈ అత్యంతరాలకు గాంధి జవాబు. ఈ నా విప్లవం ఒక్కుమ్మడినా వెళ్ళి ఎగబడిఅరిసంచేసుకునేదికాదు. క్రమేణా అధికారం సామూహికపరం అవుతూవుంటుంది. కడపటి దశలో తమ అధికారాన్ని నిర్వి ఘ్నం గా చలాయించగలిగే జాహతు వారికి కలిగేవుంటుంది. అందుచేత ఈ మధ్యకాలంలో నియంతృత్వం అనవసరం.

"సూక్ష్మవ్యవస్థ అనే పందును అహింసావిధానం చెట్టుమీదనే పండనిస్తుంది. పచ్చి కాయను కోస్తే దానిని మళ్ళీ మాగవేయవలెగదా (ప్రభుత్వాధికారం చెలాయింపు); ముందుగా పనికిరాని పస్తువులను, శత్రువులనాన్ని ఒకచోట చెర్చిపెట్టడం అంటూ లేదు గనక, పునర్నిర్మాణయత్నంలోకూడా. గలుక్కోవ అధికారం చేజిక్కించుకున్న దరిమిలాన జరిగే కర్మకాండ అవసరంవుండదు. విదేశీయశక్తిని లేక దేశంలోని విద్రోహశక్తిని ఎదిర్కొని, దానినుండి కొత్తప్రభుత్వాన్ని సంరక్షించవలసిన అవసరం వుండదు. అవసరమైన జాడ్యాలు అంటించుకునేదే లేదు గనక వాటికి చికిత్స అవసరమేలేదు"

అత్యధిక పరిశ్రమాభివృద్ధిగల దేశంలో ఆర్థికవిధానాన్ని అంతటినీ సామూహికస్వామ్యంలోకి తెచ్చినపుడు, ఇప్పటి మానవజీవన పరిణామంలో, అది తిరా నియంత నడిపించే కమ్యూనిస్టు విధానంగానో, లేక మేనేజర్ల పరిపాలనా విధానంగానో తేలి అధికారం ఒక కొద్దిమందికి చేజిక్కించుకుంటాగల ప్రమాదం కద్దు. అది 'స్వతంత్రులు, సమానులు' అనవారి సమాజంగా వుండదు, దానిని ఫాసిజమనండి, మరొకటనండి. జర్మనీ లేక రష్యాపద్ధతిలో వుంటుంది. పరిశ్రమల వ్యాప్తి విషయంలో గాంధిజీకి కొన్ని అభిప్రాయములున్నవి. వాటివలన, పాశ్చాత్య దేశాలలో సోషలిజం మేనేజర్ల పరిపాలనలోకి పరిణామం పొందకుండా కాపాడేదానికి వీలుకావచ్చును. గాంధి సిద్ధాంతం : ఏ పరిపాలనలో అతి కొంచెంగా పరిపాలన వుంటుందో, ఆ పరిపాలనే సర్వోత్తమం.

(సశేషం)

(Courtesy: 'Editors - Gandhiji' Birthday Volume—Karnatic Publishing House-Bombay).

యోగరత్నాకరము

ప్రథమ ద్వితీయ సంపుటములు 13-0-0

(ఖర్చులు ప్రత్యేకము)

అధ్యక్షుని ఆశ్రమము :
పండిత యేటూరు శ్రీనివాసాచార్యులుగారు
ఆరోగ్యభవనం
చంద్రపాకవీధి, : : నెల్లూరు.

గొల్లభామ మార్కు

పాలడబ్బాలు




స్టాకు పెట్టిబడి

పెద్దడబ్బా 1—0—0
చిల్లరడబ్బా 0-0-2

దొరకు చోటు :

పొత్తూరు లక్ష్మయ్యశెట్టి & సన్సు,
నెల్లూరు.

నెల్లూరులో ప్రసిద్ధిగాంచిన యం. కె. కోరాగారి
దంతములు కట్టు ఆసుపత్రి.



కృత్రిమదంతములు ఒక్కొక్కటిగాగాని,
పూర్తిసెట్టుగాగాని కట్టబడును.
పంటి నొప్పిమేగాని, వంటి - చిగుళ్ళ చికిత్సగూడ చేయబడును. దెబ్బతిన్నపండ్లు తిరిగి సమమైనగూడా తీసివేయబడును.

డా॥ యం. కె. కోరా, ట్రంకురోడ్డు, నెల్లూరు.

జమీన్ రైతు
26-1-45

నేడు

'స్వేచ్ఛాపతాక వినువీధి నెగురవేతు స్వేచ్ఛాను గీతాం జగమెల్ల మ్రోగింతు' నని నేడు భారత పుత్రీపుత్రులమంతా దిక్కులు పిక్కటిల్లేటట్లు, మహానందంతో గానం చేస్తాము. సత్వర స్వాతంత్ర్య భానోదయానికై కృషిచేస్తామనికంకణబద్ధులమవుదాము.

అన్ని అడ్డంకులు దాటివచ్చాము. మన స్వాతంత్ర్యరథం పాటునబడ్డది. దృఢసంకల్పంతో దానిని ముమ్ముందుకు తరలించడమే తరువాయి. మూడోపార్టీఏజంట్లు ఇక్కడ వున్నన్నాళ్లూ ఏవేవో అర్థంలేని సమస్యలన్నీ తలయెత్తుతూ వుంటవి. కాని పట్టువీడక పురోగాములమై స్వాతంత్ర్యోద్యమ పథం వెంట నడిచితిమా, సర్వం మనకు సానుకూలంకాక తప్పదు.

నేడు మిగిలింది మనం ఒక్క అంగ ముందుకు వేయడమే. కృతనిశ్చయులమై దీనిని వేసితిమా, స్వతంత్రభారతప్రాప్తి స్థిరమైనమాట. దీనికి సంఘటన అవసరం. ఇంతవరకు ఆందోళన చేసినాము. ఇకమీద మన జాతీయసంస్థలను సుదృఢం చేసుకొని పోవలసియున్నది. అదే ఇక మనం చేయవలసిన తపస్సు.

జైలుగేట్లన్నీ తెరవండి.

ఒకవంక భూలాభాయి దేశాయి ప్రతిష్టంభనా పరిష్కార ప్రయత్నంచేస్తున్నారు,

వేరొకవంక ముస్లింలీగుగూడ వైస్రాయి కౌన్సిల్‌లో ప్రవేసించ తలచినట్లున్నదని వింటున్నాము.

మరొకవంక హిందూ మహాసభ శ్యాంప్రసాద్ గూడ రాజీపడు తలంపును ప్రకటించాడు.

భారత కార్మిక, కర్షక, ప్రజావాణి దీనినే అర్థించినది.

ఇక రాజీప్రయత్నం సఫలమగునట్లు చూడవలసిన బాధ్యత వేవెల్‌దీ, బ్రిటిష్ ప్రభుత్వముదే.

భారతదేశములో అన్నివర్గములు ఫాసిస్టు వ్యతిరేకతను ప్రస్ఫుటముగా ప్రకటించినాయి.

అటు కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ, ఇటు కాంగ్రెస్ సోషలిస్టు జయప్రకాష్, ఫార్వర్డుబ్లాకు నాయకులు రూయికర్, కామత్‌లు గూడ అక్షరాజ్య పరాజయమునాకాంక్షించినారు.

ఇక అట్టితరి విశాలభారతావనిలోని అన్ని జైళ్ల గేట్లుతెరచి, రాజీకి సుముఖ వాతావరణం కల్పించినచో ప్రతిష్టంభన అంతమొందించుట వైస్రాయి విధ్యుక్తధర్మమని మా విజ్ఞప్తి.

విశాల భారతావని అనే జైలుగేటునే తెరచినచో యుద్ధాశయముకురూపురేఖలిచ్చుటేగాక సత్వర సంగ్రామవిజయము స్వేచ్ఛాకాంతి, అభ్యుదయ ప్రపంచ నిర్మాణముకు ప్రథమ సోపానము కాగలదు. ఏర్పచిన వారౌతారు.

కాంగ్రెసుజండా ఆకాశవీధుల ఎగురుచునున్న దల్లదిగో!



స్వరాజ్య ప్రతిజ్ఞ.

'భారతదేశ సంపూర్ణ స్వరాజ్యం సంపాదించటమే సంవత్సరాల తరబడి నాకు లక్ష్యంగా ఉన్నది. ఇప్పుడు వెంటనే సాధించదలచుకున్న లక్ష్యంకూడా ఇదే. సత్య అహింసాత్మకములయిన సాధనోపాయము లాశ్రయించి స్వరాజ్యం సాధింపదలచుకున్నాను: సాధించేవరకు విశ్రమించనని మళ్ళీ యీ స్వాతంత్ర్యోత్సవంనాడు ప్రతిజ్ఞచేస్తున్నాను. 'గాడ్' అనిగాని, 'అల్లా' అనిగాని, పరమాత్మ అనిగాని, స్మరించే అగోచర దివ్యశక్తి సహాయంతో ఈ నా ప్రతిజ్ఞ నెరవేరుస్తాను. —గాంధీ ఆదేశం'

సరికి సరి!

'అంతర్జాతీయత దృష్టి నలవరచుకోవాలి. మాస్కోలో ఒక కాలు. బొంబాయిలో ఒక కాలు పెడతారని (కమ్యూనిస్టులను) హేళనచేయు పనిలేదు. నెహ్రూ ఆనందభవనంలో ఒకకాలు. చైనాలో ఒక కాలు వుంచటంలేదా?" అని శ్రీమతి సరోజినిదేవి కమ్యూనిస్టు ధ్వజమెత్తుకొని ఊరేగుతూమాట్లాడిన ఆ దేసభలో శ్రీ పి. సి. గారు ' జాతీయతనుపీడి అంతర్జాతీయతకు పాకులాడుట నేలనువిడిచి సాము చేయుటే పెద్దరాచబాట కాలుపెడితే పిరికితీరుతుంది అంటూ జాతీయతను చులకనగా చూడరాదని' హెచ్చరించారు.

• • •

మదార్సులో అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సభలు జయప్రదంగా జరిగాయి. కార్మికులలో పనిచేయు కాంగ్రెస్ వాదులందరిని 'నేషనల్ లేబర్‌ఫ్రంట్' క్రింద సమీకరించి, ఒకే క్రమపద్ధతి, శిక్షణక్రింద నడిపించుచూ, కార్మికులలో జాతీయ ప్రబోధం జరపాలని గిరిగారు కాంగ్రెస్ వాదులకు తెల్పారు.

జగత్కథ:

జర్మనీ: చర్చిల్ నూత్న వైఖరి?

యుగోస్లావియారాజు పీటర్ ఎదురుతిరిగాడు. కమ్యూనిస్టు మార్షల్ టిటో-సుబాసిక్ ప్రధాని ఒడంబడుచుకున్న సమాధానానికి ఆతడంగీకరించలేదు. ఐతే ఏం? చర్చిలుకు టిటో ఎంతచెపితే అంత. కారణం యుగోస్లావియా రష్యారాజ్యం.

ఆ గిరిదాటి బాల్కనారంగంలో రష్యా దిగడు, గ్రీస్ బ్రిటిష్‌రాజ్యం. ఇక్కడ ప్రజాపక్షంలోని కమ్యూనిస్టులను చర్చిల్ పడతిట్టవచ్చును, స్టాలిన్ కిమన్నాస్తి.

• • •

గ్రీస్‌గాడవమూలాన బ్రిటిష్ సామ్రాజ్య మహామంత్రి నానా హైరాం పడుతున్నాడు. మహా సంగ్రామ మధ్యంలో ఇన్నిముక్కచీవాట్లు పార్లమెంటు చేతతిన్న ప్రధానిని మనమెరగం. అనూరాన్ బెవాన్ అన్నవి మాటలా? ఈమాటఆని ఆమాట అనలేదు అనలేముగదా! డిగుల్బాజీ, కట్టుకథలకర్త, అబద్ధాలకోరు- ఈపద్ధతిలో విమర్శసాగింది. ఎవరెన్ని విమర్శలుజేసినా, బ్రిటిష్ ప్రభువుల వియ్యంకుడికి అపకారంలేకుండా పోయేవనికి చర్చిల్ సుతరాం

గ్రీస్‌లో కమ్యూనిస్టులను హతమార్చి, ప్రజాపక్షంలోని ఇతరకక్షలను వారినుండి వేరుపరచి, ఆ కక్షలను గ్రీస్ ప్రధానమంత్రితో సమాధానపరచి, గ్రీస్‌రాజు పునఃప్రతిష్టాపనకు అనుకూలవాతావరణం ఏర్పరచవలెనని చర్చిల్ పట్టుదల గల్గివున్నాడు. ప్రజాపక్షం రాజీకివచ్చేసూచనలు మళ్లీ కనిపిస్తున్నవి.

• • •

లండన్-లుబ్లిన్ పోలండు గవర్నమెంటులకు మధ్య అమెరికావని అవస్థగావున్నది. ఇదివరకు లండన్ గవర్నమెంటుకు ఒక అమెరికా ప్రతినిధి వుండెను. ఆయనిపుడు స్వదేశంలో వున్నాడు. తిరిగి ఆయన లండన్‌కే వెళకాడట. లుబ్లిన్ (మాస్కోమానస) ప్రభుత్వాన్ని అమెరికా గమనించదట. మిత్రమండలిలోగల ఏకాభిప్రాయానికి ఇదొక ఉదాహరణమా?

ఈ చిక్కు తీర్చడానికి లండన్ పోలండు గవర్నమెంటు మళ్ళీ రష్యాతో సంప్రదింపులకై ప్రయత్నం చేస్తున్నది. ఈ ఉద్యమం ఫలప్రదమైతే మంచిదే.

• • •

శత్రుదేశ ప్రజలపై పగసాధించే ప్రయత్నం వినాశకారియనీ, యుద్ధం సత్వరంగా ముగియదానికైనా అది సహకారి కాదనీ ఇదివరకెందరు విజ్ఞులు బోధించినా వినక, జర్మన్లనందరినీ నేలబెట్టి కాంరాస్త్రాం అని బ్రిటిష్ సామ్రాజ్య సింగాలు గర్జించినయి. అదిక లాభంలేదని చర్చిల్ కనిపెట్టినారు. జర్మన్‌ప్రజలకు నాజీలకు వ్యతిరేకంగా ప్రబోధం సాగించగల సమయం వచ్చిందట. బేషరతుగా జర్మనీ లొంగిందంటే నైతికమైన కట్టుబాట్లను వీడి నిర్దాక్షిణ్యంగా మిత్రమండలి వర్తించదట. ఈ మాటలు మునుపే చెప్పివుంటే సీజ్‌ఫ్రీడ్‌లో యింత శత్రువిజృంభణవుండివుండదేమో! ఇదివరకే విజ్ఞుల మాటలువిని బ్రిటిష్ తంత్రజ్ఞులు వర్తించివుంటే ఈపాటికి యుద్ధం సానుకూలంగా సంపూర్ణమయ్యేదేమో!

• • •

పసిఫిక్‌దేశాల సభలో ఆసియా రాజ్యమైన జపానును ధ్వంసంచేసేపద్ధతిని సమాలోచించివుండగా, జపానుతో ప్రబలవిరోధం సాగిస్తూవున్న చాంగ్-కై షేక్ (ఇదివరకు మదాం చాంగ్) అన్నమాటలు వినండి. 'మాకు జపాన్ ప్రజలపై పగసాధించే ఉద్దేశ్యంలేదు.' అదే సరియైనవైఖరి.

మిత్రమండలి దృష్టిలో దుర్మార్గులు నాజీలు. జపాన్ మిలిటరీవేత్తలేకాని జర్మన్‌ప్రజలు, జపాన్ ప్రజలు కాదనీ, మిత్రపాలిత ప్రపంచంలో ఆ ప్రజలకు గౌరవప్రేయస్థానం వుంటుందని స్పష్టమైతే యుద్ధం శీఘ్రతరంగా ముగిసిపోతుందని అనుభవపరులగు లోకజ్ఞుల విశ్వాసం.

ఆంధ్ర రాష్ట్ర విద్యార్థికాంగ్రెస్

ఆచార్యరంగా అధ్యక్షతన లగస్టు తీర్మానాన్ని పునరుద్ఘాటిస్తూ, స్వాతంత్ర్యశపథంతీసుకున్న ఆంధ్ర జాతీయవిద్యార్థిమహాసభ జనవరి 20, 21 తేదులలో బందరులో జయప్రదంగా జరిగింది. వైజ్ఞానిక మహాసభ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి అధ్యక్షతన దిగ్విజయంగాజరిగింది. కమ్యూనిస్టు కొంటెకాయలు సభలలో కాస్తఅల్లరిచేయటం, అర్ధచంద్రాకారాలతో బయట పడడం, పిమ్మట వీధిలోవెళ్లుతున్న జాతీయ విద్యార్థులను దాడులు, కొయ్యదాకులు బొడ్లోపెట్టుక వచ్చినకమ్యూనిస్టు రౌడీలు కొందరు హింసించడం, తరిమిలాన అరెస్టులు ఇవన్నీ రామాయణంలో పిడకలవేట జరిగిపోయినవి. భూపతి 'కమ్యూనిస్టుపార్టీ నేడు పీనుగ. వెంటనే దానికి తగిన సంస్కారం చేయకపోతే దుర్గంధం కొడుతుంది' అన్నాడని పట్టుకవచ్చిన సి. ఐ. డి. కామ్రేడ్లకు కొందరికి ఆగ్రహంవచ్చి గంతువేయగా రెండు మంది ప్రయోగములతో రచ్చఅణిగిపోయింది.

కాళేశ్వరరావుగారపన్యాసం మాస్కో మానస వైయ్యాలకు సభావిజయంచూచి కండ్లు కుట్టినయ్.

(మేముకోరినరీతిని ఉపన్యాసాలు ముందుగా మాకువచ్చివుంటే, సమయస్ఫూర్తితో తంతిద్వారా వార్తలు తక్షణం మాకు చేరివుంటే 'జమీన్‌రైతు' సంపూర్ణంగా ఈవారమే విద్యార్థి సభా వివరాలన్నిటిని తెలియజేసివుండేది

—సంపాదకులు జ.రై.)

పోస్టుమెన్ గోడు

"బాధ్యతలు యెక్కువ, జీతంతక్కువ"గల ఉద్యోగమే. పోస్టుమెనాల 'ఉద్యోగం, ఇదివరలోవున్న రూ. 18—38 ల స్కేలును రూ. 18—28 లకు తగ్గించటం అనలేఅన్యాయం. అన్నివస్తువుల ధరలు పెరిగిన యీరోజులలో, పోస్టుమెన్‌జీతం 50—70 లకు పెంచాలి (2) మూడురోజులలో బీటు 32 మైళ్లకు మించియుండరాదు (3) పొరుగూళ్లకువెళ్లినపుడు బేటాలు యివ్వాలి. (4) రెండుసంవత్సరాల సర్వీసు కావడంతో పర్మినెంట్‌చెయ్యాలి. (5) వున్నత విద్యలు చదివినవారితోపాటుగాకుండా, డిపార్టుమెంటల్ వుద్యోగులకు ప్రత్యేకపరీక్షలుపెట్టి పైవుద్యోగాలకు పోనివ్వాలి.

యుద్ధానంతర స్కేలులువేసే ప్రభుత్వం, బొంబాయి, పూనాలలోనే దీని విషయమై విచారణ జరుపుచున్నది. కాని అది దేశమంతటికీ అన్వయింపజేయాలి. ఇందుకు పోస్టుమెన్‌సంఘాలు ఆందోళన చెయ్యాలి. —పోస్టుమెన్.

మాచర్లవారిపాలెం

చిన్నరైతులకు కిరసనాయిల్ దొరకడం కష్టంగావున్నది. ఇక వచ్చులకూ ఇబ్బందివస్తుందికాబోలు. తహసీల్దార్‌గారు శ్రద్ధవహించవలసిందని కోరుతున్నాం. - ఒకడు.

నిర్మాణ కార్యక్రమం

—•—

మెడికల్‌గ్రౌండ్సుమీద విరుద్ధమైన మహాత్ముడు దేశంలో రాజకీయ ప్రతిష్టంభనను తొలగించుటకు ఎన్నో యత్నములుచేసెను. కాని ముదిపీడలేదు. అందుచే వారు నిరుత్సాహపడక, "నాకు అవశ్యమనిపించినదిలేదు. కాంగ్రెసువారు మాత్రము యివ్వరు నిర్మాణ కార్యక్రమములో నిమగ్నులుకాండి" అని సందేశమిచ్చిరి.

నేను అంతా నిర్మాణకార్యక్రమం చేస్తామ. రాట్నం మినహా: అని అంటే లాభం ఏమి: దీన్నాక్షేపించినచో కాంగ్రెస్ సూత్రాలకే దెబ్బగొట్టినట్లు కాదా:

దేశంలో యితరపార్టీలున్నవికదూ:

కమ్యూనిస్టుపార్టీ, ముస్లింలీగు, హిందుమహాసభ రాయిస్టులని. వీటి ప్రధానసూత్రం అహింసకాదు, దానికంత ప్రాధాన్యతలేదుండదు, రాట్నంమీద వైవాటికి అనలే నమ్మకంలేదు.

కాంగ్రెసులోవుండీఎవరైనా నాకందులో రాట్నం నమ్మకంలేదు, నూలు తియలేను, తక్కినవిదంతా చేస్తానని చెల్లించడానికి బూనుకొన్న ఏమగును: రేపు మరొకడు హిందు మహాన్మదీయుని ఐక్యత తప్ప, మరొకడు హరిజనసమస్యతప్ప, వేరొకడు అహింసతప్ప, వేరొకడు బ్లాక్‌మార్కెట్టు తప్ప, ఇంకొకడు అద్దరుమినహా తక్కినహంశాలలో నేనజేస్తానంటే, మినహాయింపు యివ్వవలసిందేనా: ఇట్టి భావాలు 15 గురిలోపుంచే 15 పాయింట్లకే పొత్తుకుదరక టార్పెడోలాగు దెబ్బతగులుతుంది. అది మూలపురుషునికే దెబ్బకొట్టినట్లగును. రాట్నం క్లాసును తీసేయాలని 1944 లోన కోరవలసినది: ఆలోచన చేయడం అవసరం.

మీ మీ అంతరాత్మలను పరిశోధించుకోరాదా: ఈ సందర్భంలో బొంబై ఫోరంఎడిటర్ ఆల్వాగారు "మనలో గొర్రె చర్మాలనుకప్పుకొన్న తోడేళ్లను కనిపెట్టండి" కమ్యూనిస్టు టింజి (రంగు) ని చేర్చవద్దని నుడివిన, పలుకులను మరువరాదు.

—రాట్నం.

తగదు సుమా?

క్రొంగ్రెస్‌లో చేరువారు కాంగ్రెస్ ఆశయముల యెడలను, కార్యక్రమముల యెడలను, కాంగ్రెస్ పతాక యెడలను, అచంచలమును, నిర్వ్యాజ్యమును అగు భక్తి విశ్వాసములతో నుండవలెనియు, కాంగ్రెస్ విధానమునకు విరుద్ధమైన కార్యక్రమములకు ప్రత్యక్షంగ గానీ, పరోక్షముగగానీ తోడ్పడరాదనియు మాత్రము కాంగ్రెస్ కోరుచున్నది.

కాంగ్రెస్‌తో సంబంధంలేని రాజకీయవర్గములు పక్షములుగానీ రాజకీయ ప్రాముఖ్యంగల మతసంస్థలుగానీ తమ ప్రచారము నిమిత్తమై కాంగ్రెసుపేరు ప్రతిష్టలను ఉపయోగించుకొని తద్వారా వ్యక్తుల మానసములు కలవరపెట్టుటకు యెంత మాత్రమును వీలులేదు.

—శ్రీమతి సరోజినీనాయుడు
(కాంగ్రెస్ వర్కింగు కమిటీ)

ఇది కమ్యూనిస్టులకు అన్వయించుచుందా? మాటి మాటికి గాంధీదగ్గరకు ఇక యిట్టి చిల్లర పేచీల పరిష్కారముకు వరుగెత్తి విసువు జనింపచేయకుండురుగాక: కాంగ్రెసువాదులున్నూ దీని పరమార్థమును గమనింతురుగాక:

కార్మిక నాయకుడు శ్రీ గిరిగారి కర్తవ్యం

జాతీయకార్మికనాయకుడుగిరిగారు కమ్యూనిస్టులచే తప్పుడుత్రోవన నడిపింపబడుచున్న కార్మికులను జాతీయమార్గమున నడుపుటకుగాక:

—FORUM.

తుంగభద్రప్రాజెక్టు నిర్మాణ శంఖుస్థాపనోత్సవం ఫిబ్రవరిలో జరుగునని తెలియుచున్నది.

సంపాదకలేఖ

'జమీన్‌రైతు' సంపాదకులకు

అయ్యా,

హయ్యరు ఎలిమెంటరీగ్రేడు టీచర్లు S.S.L.C. లేక మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులైనచో సెకండరీగ్రేడు శిక్షణకెలు పొందుటకు అవకాశముండినది. దానిని రద్దుపరచినట్లు 1940 అక్టోబరు 1 తేది గజెటులో ప్రకటింపబడెను. అప్పటికే S.S.L.C. మున్నగు పరీక్షలకు సెప్టెంబరులో పరీక్షరుసుము చెల్లించినవారికిది తీరనినష్టము కల్గించినది. ఎన్నోవిజ్ఞాపనలు ప్రభుత్వమునకు చేయబడినవి. ఇటీవల 2—1—45 దిన పోర్టుసెంట్‌జార్జి గజెటులో G.O. Ms 1758/22—11—44 M.E.R. 138 రూపున సవరించినట్లు ప్రకటనవల్ల తెలియుచున్నది. ఈసవరణ కేవలం 1940-41 సూచిసంవత్సరంనుండి ట్రైనింగుపొందిన హయ్యరుగ్రేడు ఉపాధ్యాయులకుమాత్రం సెకండరీగ్రేడు ట్రైనింగు పరీక్షకుపోవుటకు అవకాశముకలిగినది. కాని అంతకుముందు ట్రైనింగుపొంది 1940 లో 128 M.E.R. సవరణవల్ల నష్టపడ్డ హయ్యరుగ్రేడు ఉపాధ్యాయులకు యేవిధముగా తోడ్పడులేదు. కాన "1940-41 లో ట్రైనింగుపొందిన" అనుపదము లేవా సవరణలో తొలగించి వెంటనే హయ్యరుగ్రేడు ఉపాధ్యాయులెల్లరకు అవకాశమును కలుగజేయుడురని (సెకండరీగ్రేడు పరీక్షకు పోవుటకు) ప్రభుత్వమును కోరుచున్నాను.

వానిలి
7—1—45 } బి. కె. రాఘవయ్య

గండికోట ప్రాజక్టు

ఒక సూచన

పిటివసతులు కల్పించుటకు చాలా అవకాశములున్నవి. జలాధారములు నిర్మించేదిక్కులేదు. ఎంత వర్షము కురిసిన సముద్రమునకె. గండికోట ప్రాజక్టు సోమశిల అనకట్టద్వారాగాకుండా కడపజిల్లా బద్వేలి తాలూకానుండి దోర్నాలకనుమగుండా రావచ్చును. యీకాలువ నిర్మాణమునకు ఆయ్యేఖర్చులు పారుదల భూములపై 10 సంవత్సర వాయిదాలుగా చెల్లించుటకు రైతులు యిష్టపడరాదు. గాని వదుపాయములు జేసేవారులేరు, యీ తాలూకా 110 వేల జనులకు యు 1500 యకరముల మాగాణి భూములు కలవంటె ఎంతవర్షము కురిసి ఏమి ప్రయోజనము: పాడుదల కాఖవారు ఏమైనా కనికరముజూపిస్తారా:

అగస్త్యరాజు సుబ్బరాయుడు,

చల్లాయపాళెం వరికోతలు సమిష్టి ప్రయత్నం

రైతులు. కూలీలు స్త్రీలు, బాలురు, వృద్ధులు, యువకులు, కందోవకలండాయిగా అన్నికులాలవారు ఒక కట్టగాయేకమై చీలిపోయినపార్టీ పోగా మిగతవారు కొడవళ్లు పుచ్చుకొని రైతు కూలీపాటలతో రైతుసంఘాలకు జై జైలు కొట్టుచు వరిచేలవద్దగావంది ఆహ్వానించుచుండే పాటలతోను జై జై ధ్వనులతోను సంబంధరహిత ఉన్నవాళ్ల కయ్యల్లా వరుసగాకోసి ఐక్యతతో కోతలుసాగిస్తున్నారు.

యీ వుల్లాసాలిలావుండే వీటిమీద పూర్లో కొన్ని కత్తులు తళతళలు కురిపించాయి. యీ దినాలలోగూడా యీ దౌర్జన్యాలుంటాయా మహానుభావా:

—ఒక బక్కరైతు.

ఆరోగ్య కారణాలవల్ల విడుదలైన కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యులు డాక్టర్ పి. సి. ఘోష్‌గారు గాంధీజీతో రాజకీయాలు చర్చించారు.

చెట్లు ఏలం!

శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామివారి
దేవస్థానం - గూడూరు.

(లోగడ 1—1—45 తేది జమీన్‌రైతులో ప్రకటించిన ప్రకారం ఏలం 20-1-45 తేది గాక 29-1-45 తేది జరుగును కావ తేది మార్పును గమనించేది)

1. మేకనూరు శ్రోత్రియంలో కట్టెయేలం షరత్తులు.
2. గూడూరు దేవస్థానము ఆపీసులో 29—1—45దిన సాయంత్రం 4 గం॥ యేలంపాట జరుపబడును.
3. కట్టెకొయేలంచేయుటకు ప్రదేశములు మేకనూరులో దేవస్థానము సౌకర్యవల్లగాని దేవస్థానము ఆపీసులో ప్లానుదాఖలువల్లగాని తెలుసుకోవచ్చును
4. చింత, వేప, కుంకుడు, తాటి, రంగేడుచెట్లుతప్ప యితరకట్టె యేలం చేయబడును.
5. యేలంపాట పెట్టదలచుకొన్నవారు స్వయంగా యేలంపాట పెట్టవలెను.
6. పాటపాటదార్లమీద యేలం తెంచబడును. పాటపెట్టదలచుకున్నవారు పాటకు పూర్వము దేవస్థానం ఆపీసులో రు 25/- దరావత్తుకట్టిరశీదు పొందనిదే యేలం పాట పెట్టుటకు హక్కులేదు.
7. పాటపాట ఎవరిమీద తెంచబడునో వారు యేలంపాట మొత్తములో నగము ప్రైకము అప్పుడే ఒక గంట కాలంలోపల చెల్లించి రశీదు పొందవలసినది. అట్లు రశీదు పొందనిదే యేలం ఖాయపరచబడదు.
8. అట్లు నగము ప్రైకము చెల్లించక రశీదు పొందని యెడలదరావత్తు కోల్పోయి యేలం రద్దుపరచ బడమేగాక తిరుగ యేలంచేసి అందువల్ల కలుగు నష్టమును రాబట్టుకొనుటకు మేనేజింగ్ ట్రస్టి గారికి అధికార మున్నది.
9. తక్కువ పాటదారుం దరావత్తు మొత్తము ఏలం ఆఖరున వాపసు చేయబడును.
10. యేలంతేదినాడు ఖాయపరచబడిన పాటదారుడు యేలంపాట మొత్తములో కట్టి రశీదుపొందిన నగము ప్రైకముపోను కొరవప్రైకము పూర్తిగా కట్టి రశీదుపొంది కట్టె వరుకుదు ప్రారంభించవలయును. అట్లు చేయనిదే కట్టె వరకుటకు అధికారములేదు.
11. ఏలం తేది మొదలు 10 మాసములోపల పాటదారుడు కట్టె వరికించుకొని అచ్చటనుంచి తొలించుకొనవలయును. 10 మాసములు గడిచిన పెంటనే వరకు దూలంచేయబడిన ప్రదేశంలో నాటికి నిలిచియుండు వరికిన, వరకబోవు కట్టె వగైరాను ఏలాటి నోటీసుతో నిమిత్తము లేకనే మా స్వాధీనము పరచుకొనబడును. వరకు ప్రదేశములో కట్టెతో పాటదారునికి ఏలాటి సంబంధము లేదు.
12. కట్టెనరుకుటలో భూమిపట్టమునకు మూడు అంగుళములు వదలి నరకవలెను.
13. పాటదారుడు చింత, వేప, కుంకుడు, తాటి, రంగేడు చెట్లుతప్ప యితరకట్టె వరికించుకొని తీసుకొనిపోవలసినదేకాని యితర ఏవిధమైన పర్యటి చేయుటకు అధికారములేదు.
14. పాటదారుడు ఏలం సమయమునకు ముందు కట్టెనరుకుటకును యివ్వబడు ప్రదేశము చూచుకొనవచ్చును
15. యేలంపాట గురించి కలిగె తగాదాలుగాని మరియే యితర విషయములుగాని మేనేజింగ్ ట్రస్టిగారి తీర్మానమే కడపటి తీర్మానము, ఖాయపరచబడిన పాటదారుడు మేనేజింగ్ ట్రస్టిగారికి వారు నిర్ణయించు షరత్తులకు యీలం షరత్తులతో లోబడి అగ్రిమెంటువ్రాసి ఇవ్వవలయును.
16. ఏకారణముచేనైనను యీలం పరికాదనియు దేవస్థానమునకు నష్టమని మేనేజింగ్ ట్రస్టిగారికి తోచినయెడల యేలం పరిపివేయుటకున్ను పాటపాట ఖాయపరచబడిన తరువాతనే రద్దు పరచుటకున్ను మేనేజింగు ట్రస్టిగారికి అధికారమున్నది.

కె. రామకాస్త్రులు నాయుడు,
మేనేజింగ్‌ట్రస్టీ.

కావలి డి. ము. కోర్టులో

E. P. 300/44
Kavali P. C. 4/1940.

వోదుగంటి సుబ్బరాయుడు వగైరా — వాదులు
కొలిపాకం చినకోటయ్య — ప్రతివాది

ప్రతివాదికి— వాదులు యీ రిక్రిని అమలు జరిగించమనిన్ని యీ నెంబరున దస్తికాందిన స్థిరాస్తిని యూం వేయించమనిన్నికోరి దరఖాస్తు దాఖలు చేసియున్నందున వోటీసునిమిత్తం 6-2-45 దిన వాయిదా వేయబడివున్నది. ప్రతివాదికి ఆజేసన ఉన్న యెడల వాయిదారోజు పూర్వయం 10 గంటలకు యీ కోర్టుకు హాజరై తెలుపుకోవలెను.

కావలి
7—1—45 } ఏసుమత్తి సత్యనారాయణ,
రిక్రిహోల్డరు పబ్లి.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 665/1944.

వాది: వెంకటగిరి రాజాగారు
ప్రతివాది: 1. కొల్లూరు దొరస్వామిరాజు
2. కొల్లూరు

యీవెండరున వాదిగారు ప్రతివాదులమీద కుమ్మరపాలెం గ్రామ తలారి సర్వీసు యినాముకు సన 1350 to 1352 వరకు క్విట్ రెంటు దస్తు రు 119—5—2 రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినారు. గనుక యీదావాలో 1 వ ప్రతివాదికిగం ఆజ్ఞ ఇదా 15—2—45 తేది పగడా 10 గంటలకు హైకోర్టు వారియెదుట తెలుపుకొనవలెను. లేనియెడల 1 వ ప్రతివాది పరోక్షమందు తీర్మానము చేయబడును.

వి. వేదాంతాచారి బి. ఎ. బి. ఎల్.
వాదిగారి ప్లీడరు.

టీ స్మోక్

దమ్ములో కడుపునొప్పికి అద్భుతమగు మందు పెల 2—8—0. పోస్టేజి వేరు.
సైపీర్ ట్రేడింగ్ కంపెనీ పాలమూరు
ఆత్తిరిపోస్టు. వెస్టుగోదావరి జిల్లా.

నర్విట

NERVITA

నిరాశాపరులకు ఆశాజ్యోతి:

16,000 మందికిపైగా వుపయోగించి మెచ్చుకొనిన ఔషధరాజము నర్విట.

ఏవిధముచేతనైనను నరముల పటుత్వమును పోగొట్టుకొనినవారు, శుక్లనష్టము, కాళ్లతిత, గుండెదడ, అగ్నిమాంద్యం వీటిచే బాధపడువారికి పెంటనే గుణమిచ్చును. ఎంత పీరైన శుక్లమునైనను గట్టిపరచి సతీపతుల కానందమిచ్చును

పెల 40 దినములకు రు 5—0—0
20 దినములకు రు 2—12—0

బంగారంచేరిన నర్విట:-
40 దినములకు రు. 15—0—0.
20 దినములకు రు 8—0—0.

నర్విట పైపూత తైలం పెద్దబుడ్డి రు 10—0—0
చిన్నది రు 5—8—0. వీ. పీ. చార్జీ ప్రత్యేకం
వృత్తరములు రహస్యంగా వుంచబడును.

టాన్‌సినాల్ లేబరేటరీ
53 గోవిందప్పనాయకన్‌పేట. మద్రాసు.

మీ చర్మరోగములకు ?

రామబాణము

చర్మరక్షక

(Regd)

అన్నిచోట్ల దొరకును.

కుష్ఠు

ఒక మంత్రి ప్రశంస

ఆనరబుల్ పండిట్ గోదావరిస్ మిశ్రా

M. A. B. T. ఒరిస్సామంత్రి,

కటకం, 29-11-43.

తూర్పుగోదావరి జిల్లాలోని గోపాలపురములో శ్రీ రెడ్డికంపెనీవారు కుష్ఠువ్యాధికి తగు చికిత్స చేయుచున్నారని నేను ఋజుమూలముగా చెప్పుచున్నాను. లోగడ నాకు తెలిసిన స్త్రీ రోగియొకతె కుష్ఠువ్యాధికి వారి చికిత్సపొంది రెండుమాసముల కాలములోనే విశేషగుణమును పొందెను. ఆమె యింకను వారి చికిత్సపొందుచున్నది. ఆమె పొందుచున్న అభివృద్ధిని బట్టి చూడగా అనతికాలములో సంపూర్ణారోగ్యమును బడయగలదని నేను నమ్ముచున్నాను. మానవకోటికి భయంకర శత్రువైన కుష్ఠువ్యాధిని నిర్మూలించుచున్న శ్రీ రెడ్డి & కో వారు ప్రజల అభినందనములకు పాత్రులు. వారి చికిత్సా విధానము డాక్టర్లవల్ల హర్షింపదగియున్నది.

(సం) గో. మిశ్ర,
మినిష్టర్,
ఫైనాన్సు, ఎడ్యుకేషన్, డెవలప్‌మెంటు & పబ్లిసిటీ.

బొల్లి, సెగ, సవాయిలకుకూడా గ్యారంటీ చికిత్స.

క్యాటలాగు 10 భాషల్లో ఉచితము.

రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు)
గోపాలపురం, తూ॥ గోదావరి, తణుకు.

డాక్టర్ పెంచల్స్
చర్మ రంజన్

సమస్త చర్మవ్యాధులకు వుపయోగింపుడు.

చర్మరంజన్ డిపో. నెల్లూరు.

రాళ్లమర్చిన చేతిగడియారాలు



సరియైనగంట. గట్టిమెషీన్, చాలకాలం మనేది. అందమైనరకం. 15 సం॥గ్యారంటీ. క్రోమియంకేసు రు.15½ మేలది రు 16½ లు. లేడీసైజ రు.21. మేలది రు. 23. 14 క్యా. రోల్డుగోల్డు ప్లేటుది రు. 21/-. మేలది 23/-. రెక్టాంగులరు క్రోమియం 8రాళ్ల రు.27-. మేలది రు29. రోల్డుగోల్డు 8 రాళ్లది. రు 33/-. పెద్దగ్లాసు రు. 39. పోస్టేజి 10 అణాలు. ప్రతిఆర్డరుకు 1 ఫౌంటెన్‌పేనా. ఒక మనిపర్సుఒకసబ్బు ఉచితము. కేటలాగు స్టాకయిపోయింది. Order in English.

Jubilee Watch Co
P. B. 12213. :: Calcutta.

నాణ్యమునకు —
నవ నాగరికతకు —
నమ్మకానికి - వస్త్రాలయం

: భారతీ మార్టు :

ఎస్‌ప్లనేడ్ ... బ్రాంచిరోడ్డు
మదరాస్ :: నెల్లూరు

శ్రీ తిలక్ పండ్లపొడి

శాస్త్రోక్తముగ తయారైనది.

పండ్లనొప్పులను, చిగుళ్లలో రక్తముకారుట మొదలగు పండ్లవ్యాధుల బోగొట్టి చిగుళ్లను గట్టిపరచి పండ్లను శుభ్రముగ నుంచును.

పోలవరపు సుబ్బరాయుడు,
తిప్పరాజువారివీధి : : నెల్లూరు.

ఈశ్వర్సు
రత్నపురుష లేహ్యం
బలము, యౌవనముకు
(అన్నిషాపులలోను)

స్టాకిష్టులు.
పి. సుబ్బారావు & సన్సు, రవి ఫార్మసీ, కె. యస్. రావు & సన్సు, శ్రీ వెంకటేశ & కో. ఆర్యన్ ఫార్మసీ. నెల్లూరు.

1. సిద్ధమకరధ్వజ మాత్రలు:— బలహీనత, క్షయ మొ॥ వానికి 40 మా. రు. 15-0-0
2. వసంతకుసుమాకరం మాత్రలు:— మధుమేహము, అతిమూత్రము మొ॥ వానికి 60 మా. రూ. 15-0-0.
3. ఆనందసుధ:— సమస్తవ్యాధులకు 8 ఔ॥ రు. 3-0-0.
4. పూర్ణచంద్రోదయం మాత్రలు:— బలహీనతకు వీర్యవృద్ధికి 40 మా రు 10-0-0.
5. స్త్రీసుధ:—స్త్రీల సమస్తవ్యాధులకు 60 మా. రు. 4-0-0.
6. ఆరోగ్యసుధ:— సమస్తమేహవ్యాధులకు 60 మా. రు. 4-0-0.

మావద్ద యింకను 250 రకముల మందులు మూగ్రంథములును ఎల్లప్పుడును సిద్ధముగా వుండును. డాక్టర్

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు,
రాజమండ్రి. (M.S.M.Ry.)

పక్షవాతమునకు-

PARALYSIS CURE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అవ్యాధి బాధమంది మిమ్ముల విముక్తులజేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 7—0—0

డాక్టరు బొమ్మా కేశవులు
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

యువజన కాంగ్రెస్

గ్రద్దె వెంకటేశ్వరరావు, బి. యల్. నరసింహారావుగారలు దర్శాతీసూచెం. ఉప్పలక పరిసర 10 పరిసరగ్రామాలలో యువజనకాంగ్రెస్ ఆశయాలను ప్రబోధించారు.

కృష్ణాజిల్లా యువజనకాంగ్రెస్ పునుకొల్లు సీతారామాంజనేయులుగారి అధ్యక్షతన కూడి నూతన కార్యవర్గాన్ని, రాష్ట్రసభకు ప్రతినిధులను ఎన్నుకున్నది. అధ్యక్షులు బండి తిరుపతయ్య, కార్యదర్శి వ. వెంకటసుబ్బారావుగారలు. ఇప్పటికి 215 గ్రామ సంఘములు కలవు. సభ్యులసంఖ్య 8000.

అనంతపురంజిల్లా విద్యార్థిఫెడరేషన్ ఆ దేశద్రోహపుపేరును వదిలి, విద్యార్థికాంగ్రెస్ నామకరణం చేసుకున్నది. సభకు బి. వెంకటరెడ్డి బి. ఎ. బి. యల్. గారు అధ్యక్షత వహించారు. టి. నాగిరెడ్డి ఎ. యల్. సుందర్‌రావ్ (బొంబై సభనుండి వస్తూ త్రోవలో) గారలు మాట్లాడినారు.

శ్రీ కొదాలి ఆంజనేయులుగారి అధ్యక్షతన ఆదివారం పామర్రులో జరిగిన సభలో తాలూకా కాంగ్రెస్ సమితి కార్యదర్శి, భూపతి, తెమ్మానాగిరెడ్డిగారలు ఉపన్యసిస్తూ, కాంగ్రెసుఆశయాలను విశదీకరించారు.

గుడివాడ తాలూకా కాంగ్రెస్ సమితి కార్యవర్గంకూడి స్వాతంత్ర్యదినోత్సవాలు జనవరి 26 దిన అంతటా జరపవలెననీ, గ్రామ కాంగ్రెస్ సంఘాలేర్పాటుచేయవలెననీ తీర్మానించిందని పందిపాటి చలమారెడ్డిగారు తెలియజేస్తున్నారు.

ఏలూరు యువజన కాంగ్రెస్ కృషి ఫలితంగా మున్సిపాలిటీ విధించిన అదనపు బండ్లపన్ను తొలగిపోయి, బండ్లవారికి సంవత్సరానికి 3,600 రూపాయల ఆదాయం చేకూరిందని మహమ్మద్ హనీఫ్ గారు వ్రాస్తున్నారు.

బెజవాడ యువజన కాంగ్రెస్ ఆదివారం హరిజన వాడలలో సేవచేయవలెననీ, నగరంలో రెండు చోట్లలో వయోజన విద్యాలయాలు నడుపవలెననీ మున్సిపల్ ఉద్యోగుల సంఘంలో కృషిచేయవలెననీ తీర్మానించింది. మహమ్మద్ యాసీన్, గరిమెళ్ల శ్రీరామశాస్త్రిగారలను కార్యవర్గంలోకి కోఆప్టు చేసుకోవడమైనది.

ఏలూరు పట్టణ యువజనకాంగ్రెస్ ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో వీరమాచనేని వెంకటనారాయణ, పులిగంగాధరరావ్, కవుతూరి వెంకటేశ్వరరావు, భూపతి కోటీశ్వరరావుగారలు మాస్కో మానసపుత్రుల రష్యన్ జాతీయవాదాన్ని విపులీకరించారు. సభలో కొందరు కమ్యూనిస్టులు అల్లరిచేయ ప్రయత్నించారు. కాని వీరెలు సాగలేదు.

శ్రీ కేశవరపు నరసింహారావుగారింట్లో తాలూకా కాంగ్రెసువాదులు సమావేశమై కాంగ్రెస్ సమితికి 25 గురు సాధారణసభ్యులను, కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు బర్ని విశ్వేశ్వరరావు, కార్యదర్శి పందిపాటి చలమారెడ్డిగారలు. చిన్నమనేని కనకయ్య, పెయ్యల నాగయ్య, సింహాద్రి సూర్యనారాయణ, పప్పమూడి లక్ష్మీనరసింహంగారల మరణములకు చింతిస్తూ, వారికుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తూ సభలో తీర్మానించారు.

ఆంధ్ర యువజన కాంగ్రెస్ ఆదేశానుసారం పోడూరులో గ్రామసంఘం ఏర్పడింది. పోరెడ్డి గంగయ్యగారిని అధ్యక్షులుగాను, ముప్పన గంగయ్య, కూనవరాజు వీర్రాజుగార్లను కార్యదర్శులుగాను ఎన్నుకొన్నారు.

కైందుకూరు తాలూకా యువజన కాంగ్రెస్ ప్రథమ సమావేశం 30 తేది కందుకూరులో మిట్టపల్లి వారిసత్రమువద్ద జరుగును. అని సమావేశకర్త డి. వి. చౌదరిగారు వ్రాయుచున్నారు.

దర్శి వార్తలు

కొత్పెర్లకోట చెర్లో కుమ్మరు కొట్టారని పెట్టబడిన ఎస్టేటువారికేసులో వాయిదాల అనంతరం చెట్లు కొట్టారనబడిన ముగ్గురినీ వదలివేశారు. ఎస్టేటు వారల చేతుల్లో గొడ్డళ్లు లాక్కొన్నారనబడిన 'అవిరేయుడు' ఆంజనేయులుకు 25 రూ. జరిమానా విధించారు.

• • •

కురిచేడు వైశ్య వర్తకులనుండి గుంటూరుజిల్లా నాగిరెడ్డిపల్లె వర్తకులు బియ్యం తీసుకొనిపోతుంటే కురిచేటి పోలీసులు పట్టుకొని పెట్టిన కేసులో ఇద్దరికి చెరిఒక పందరూపాయలు జరిమానా విధించారు దర్శి మేజిస్ట్రేటుగారు.

• • •

గంగదేవిపల్లె గ్రామ రైతులు ఎన్నోయేండ్లనుండి కోరినమీద చెర్వు రిపేరుచేయించనందున ఎస్టేటువారికి యీసంవత్సరం శిస్తులు చెల్లించమన్నారట. అవిరంగా ఎస్టేటు పుద్యోగులకుకూడా అర్జీలిద్వారట ఇదేమి రాజ్యమండీ?

• • •

రూపాయిపన్ను చెల్లించే ప్రతి ఆసామీవద్ద టిఫెన్సు రాండ్సు క్రింద కట్టాయకరణం వసూలు చేస్తున్నారనే ఆరైతులగోల వినమేనా?

• • •

యిజారాదార్లు గ్రామవారం ప్రకారం మేకలకు పుల్లరి వసూలుచేస్తుంటే ఫారెస్టులకొరకు పుద్యోగమిచ్చిరబడ్డ ఏమలమత్రివారు ప్రత్యేకంగా మేకను 0—8—0 వంతున పుల్లరి యిమ్మని నిర్బంధపరుస్తున్నారు.

"సంచారి"

స్త్రీలకు ప్రత్యేక జాతీయ విద్యావిధానం

"మన జాతీ ప్రపంచమునందే జాతిగని ఎందునా తీసిపోదని మీపిల్లలకు పుగ్గుపాలనుండి నేర్పండి" అని శ్రీమతి సరోజనీదేవి మద్రాసులో ప్రథమ ఆంధ్రరాష్ట్ర మహిళా జాతీయ విద్యామహాసభను ప్రారంభిస్తూ స్త్రీలనుద్బోధించింది.

జాతి అను పదమును సంకుచిత అర్థములోతీసుకొనక 40 కోట్ల భారతీయులు ఒకేజాతి అను విశాలార్థమే సరియైనదని వివరించి, జాతీయవిద్య భారత జాతీయాశయముల ప్రతిబింబముగ విలసిల్లేదిగా వుండాలని మన సంస్కృతి నాగరికతల వైశిష్ట్యమును లోకానికి చాటేదిగా వుండాలని తెల్పారు.

అధ్యక్షోపన్యాసంలో శ్రీమతి పొణకా కనకమ్మగారు 'కస్తూరిబా స్మారకనిధి ధర్మకర్తల ఆశయముల కొనియాడి, "జాతీయ విద్యాలయములు స్థాపించి జాతీయతా ప్రబోధంగావించిననే సంఘము దేశము వృద్ధికివచ్చును" అనిరి.

స్త్రీలకు ప్రత్యేక విద్యావిధానం ఆవసరమని నిరూపించినమీదట స్త్రీల జాతీయవిద్యలో విధిగా గృహవైద్యము, పాకశాస్త్రము, ఆరోగ్యశాస్త్రము, ప్రథమ చికిత్స, శిశుపోషణ, సంపోత్పత్తి, శారీరశాస్త్రము, ప్రసవము, మంత్రసానితనము వగైరా లన్ని ముఖ్యభాగములుగా వుండాలనియు, వీటికి తోడుగా దేశచరిత్ర భూగోళములుగూడ బోధించాలనీ తెల్పినమీదట, కళాప్రాధాన్యతగల జాతీయవార్ధా విద్యావిధానము మన దేశమునకు అత్యంతవసరమని తెల్పిరి.

తర్వాత జాతీయ విద్యాప్రణాళిక తయారుచేయుటకు శ్రీమతి పొణకా కనకమ్మ, ఉన్నవ లక్ష్మీబాయమ్మ, మామిడిపూడి వెంకటరంగయ్య, కె. సుగుణమణి, దుర్గాబాయిగారలను ఉపసంఘంగా నియమించారు.

రాష్ట్ర మహిళాసభకు శ్రీమతి పొణకా కనకమ్మగారిని అధ్యక్షురాలుగను, శ్రీమతి దుర్గాబాయిగారిని కార్యదర్శిగను ఎన్నుకొన్నారు.

నెల్లూరు ముచ్చట్లు

వ.వ పేఁ కొరవ

"పెట్టనమ్మ పెట్టనేపెట్టదు
పెట్టేలంజాముండ పేమొచ్చింది వినాకకాలం"
అన్నట్లు. కాకితాయి యివ్వని మహాపురుషుడు
యివ్వనే యివ్వరు. అందుబాటులో వుండి ఇచ్చే వి.
వి. నాయుడు అండ్ సన్సు దుర్మార్గుడు మూతవేస్తే
ఎట్లానయ్యా అనేదే నా కంప్లైంటు.

* * *

మారణహోమంజేసే కలంకారుడు గతవారం
కావలి తా॥ చెన్నాయపాళెంలో 2, కోవూరులో 3,
కొడవలూరులో 2, మొత్తం 7 గురికి తగిలింది. గాని
మానికొకరువంతు 3 గ్గురుమాత్రం చచిపోయినారు.

....

పెంకటగిరి తాలూకా జమీ ర్యైతు కార్యవర్గ
సమావేశం 31 తేది సా॥ 4 గం॥కు పెంకటగిరిలో
జరుగుతుంది. మీరంతారండి.

....

14 వ ఆంధ్రాయుర్వేద పరిషత్తు, ఓషధీ ప్రిస్థా
నము ఫిబ్రవరి 24, 25, 26 లలో ఉదయగిరిదుర్గంలో
జరుగును. వైద్యనాటకం, ఘంటసాల రామదాసు
నాటకంగూడా- జరుగును.

....

గోరక్షణ సంఘానికి మెన్స్‌వెల్‌ఫేర్ సంఘం
వారు రు 3200 ల విరాళం యిచ్చారట- వెంకటగిరి
గోగ్రాస వినాశన హోమోద్యోతాందోళన పుణ్య
దినాల్లో యీలాంటిదానం ప్రశంసార్హంగదా।

....

తోలు దొంగతనాలకు విశ్వవిఖ్యాతిగన్న నెల్లూరు
రైలుస్టేషన్ బుకింగాపీసువద్దనైనా "క్యూ"పద్ధతి
ప్రవేశపెట్టకూడదా పోలీసుగారూ।

....

పోలీసులధికారి నాటకానికివస్తే ఏమిహంగామా.
ఏమి ఏర్పాట్లు. ఏమి ప్రదర్శనాలు. ప్రైవేటు విధి
ల్లోగూడాయితరాకాంతా ఉండవలసిందే నంటారా?

....

కస్తూరిదా స్మారకనిధి కమిటీవారు 20 తేది
సభ్యులంతా రానందున మరొకతేదికి వాయిదావేసిరి.

....

విశ్వబ్రాహ్మల విజ్ఞానవర్ధని సమాజంవారు 21
తేదిగూడి, విద్యాసదని సమకూర్పుట, జక్కన
జయంతి జరుపుట, సంఘాభ్యుదయానికి గ్రామాల్లో
ప్రచారంచేయుటలు తీర్మానించారు. కార్యవర్గ ఎన్ని
కలు జరిగాయి. సభ్యుఁపరిశతం రు 40 ల విరాళం.

....

కాంగ్రేసు అసెంబ్లీపోర్టి రెండుమాసాలైన
యివ్వటికి 'ఊదూ గుటకా' ఏమీలేదే అనేవిచారాన్ని
తెలుపుతూ, కార్యక్రమాన్ని కుపక్రమించమంటు
న్నారు హనుమయ్యగుడుడు వేమూరు- బొనుఁ
ఏమిటినిద్ర?

....

హరిజనోద్ధరణమనసుకొనే, రా॥ బా॥ శివరాజ
గారు మొన్న పురమందిరాన అంబేద్కరీయ
పురాణకాలక్షేపవినోదం కొంచెంసేపు సాగించారు.
గాంధీగార్ని చెరిచిట్టి, కాంగ్రేసును పడదిట్టి, అంబే
ద్కరును "నీవేతవ్వయిఁవరంబెడుగ రక్షించంగద"
అని గజేంద్రమోక్షణాన్ని ఆలాపించారు, ఆకాంక్షి
పానికి అధ్యక్షత వహించిన మన రేడాం లత్తయ్య
మాత్రం కొంతవ్యక్తిత్వంకలిగే ప్రసంగించారు,
యిద్ధానంతరం భూములు పాతమిలిటరీవారికివ్వ
కుండా వేవ్యానికి హరిజనుం కివ్వాలనీ. హరిజనుం
శ్రేయోవివృద్ధికి వేరుపురుగగు మద్యనిషేధం తొల
గించడం ఉచితంగాదనిచెప్పారు. "మంచినడవడి
గలిగి మనవలె జగతిలో విశ్వదాభిరామా" అని
గోయిందయ్య అన్నాడు.

అంబేద్కరీయానికి గోడమీదగూర్చొని వెన్న
లంచే హనుమాముడు పరమానందభరితాంతఃకరుడు
డాయెను.

....

గూడూరునుండి ఎవరో ఒకఉత్తరంలో మా
గుప్తగారు చాలా మంచివారండి అనివ్రాస్తూ. "అన్యా
యార్జితం విత్తంబహుమూలం వినశ్యతే"అంటేదిరిశే

ఇనాం సవరణబిల్లు చట్టమైంది.

"ఒక ఇనాంగ్రామంలో అంతకుపూర్వమే ఇనాగా
వృత్తులకోసంగాని, పాముదాయిక వుపయోగార్థం
గాని, ఇంకా యితర అమరకపద్ధతులతోగాని యినా
ములు యిచ్చివున్నప్పటికిగూడా అట్టి యినాంగ్రామం
"ఎస్టేటుకిందఁ అవ్వయిస్తుంది" అనే ఇనాంబిల్లు
సవరణకు గవర్నరుగారు అనుమతించారు. తిరుగా
ట్రిబ్యునల్ఏర్పడి యినాందార్లహక్కులనువిచారిస్తుంది
వివరాలు వచ్చేమాటు.

పల్లి మాదిరి రు 100/- వచ్చి రు 250/-లను కొట్టు
కపోతుందండి అనిపరిసమాప్తంకాదు. ఎవరిగొప్ప,
ఏమిటి సాంకేతికపదాలు?

....

కోవూరు, అత్మకూరు, సూళూరుపేట, అసి
స్టాంటు కమర్షియల్‌టాక్సు ఉద్యోగులకార్యాలయాలు
ఫిబ్రవరి 1 నుండి వుండవు, తత్క్రిందివిధంగా అ
యుదికార్లు సరుదుబాటవుతుంది.

నెల్లూరు—నెల్లూరు, ఆత్మకూరు తా॥
కావలి—కావలి, ఉదయగిరి, కోవూరు
కనిగిరి—కనిగిరి, దర్శి, కందుకూరు, పొదిలి
గూడూరు—గూడూరు, రాపూరు, సూళూరుపేట.

అని కలెక్టరువారు తెలుపుతున్నారు.

....

నెల్లూరుజిల్లా మోటారు కార్మికుల సమావేశం
25 రాత్రి జరిగింది. కొత్త సంవత్సరానికి పి. జె.
దాస్కరరావుగారిని ఆర్యాజీలుగను, మహమ్మద్
సలామును కార్యదర్శిగను, గౌరవార్యాజీలుగావెన్నెల
కంటి రాఘవయ్యగారిని ఎన్నుకొన్నారు.

....

25 తేది కళాశాల సభలో కడప శ్రీ రామమబ్బ
మ్మ, ఏలూరు ముల్పూరు చుక్కమ్మగారలు దేశ
స్వాతంత్ర్య, అభ్యుదయాల కోసం పాటుబడమని
విద్యార్థి, విద్యార్థినుల నుద్బోధించిరి.

....

వెంకటగిరిలో రైతుమీద కేసుల విచ్చేశ్వర
పూజ ప్రారంభమైంది. అప్పుడే మూడు నాలుగు
కేసులు పెట్టబడినవి.

....

ఏ వి. చలపతి మొదలియార్ గారిని కందుకూరు
డివిజన్‌కు ఎస్టేట్సు ల్యాండు అక్టు పనిచేయుటకు
స్పెషల్ డిప్టికలెక్టరుగా నియమించిరి.

....

టవ్‌లో విద్యార్థికాంగ్రెస్ వర్కర్లు విశాఖ
కరువుసహికి విరాళాలు వేయించుటకు బయలుదేరు
తున్నారు. ఉదార హృదయులంతా విరివిగా విరాళము
లొసంగవలెనని మావిజ్ఞప్తి.

....

ఈరోజు బజారులలో చాలాభాగం అంగళ్లు మూసి
వున్నాయి. జనవరి 26, 1945.

యుద్ధం

పదిమరదిక్కు యుద్ధోద్ధతి తగ్గలేదుగాని జర్మను
బలం తగ్గవచ్చుననే సూచనలున్నవి.

పదిమరకంటే తూర్పుపశ్చిక్కు 200 డివిజన్లలో
సమీక్రిం దొంగివచ్చినట్లు తోసుకొనివచ్చే రష్యా
పశ్చిమాహం జర్మనికి త్వరలోనే ఉపద్రవం కల్పించ
వచ్చు

చైనా జపాయుద్ధంలో యీమధ్య జపా
ఉద్ధతి మందకొడిగావున్నది. బర్మారోడ్డు చివర
భాగం అపజయమే యిందుకు నిదర్శనం. అమెరికా,
బ్రిటిష్ విమానదాడులవల్ల చాలా నష్టమైనట్లు
వూహించవచ్చు.

కావలి డి. ము. కోర్టులో

స్మాల్ 298/1944

వాది: పరిమోయిన వెంకయ్య

ప్రతివాది: తుమ్మల వెంకటసుబ్బారెడ్డి

యీసంబంధవాది నాము లెక్కనుబట్టి ప్రతివాది దావాచేసియున్నారు. యిందుకు యేమైనా ఆక్షేపణలు వున్నయెడల 29—1—45 తేది పగలు 11 గంటలకు మైకోర్టులో హాజరయి తెలుపుకోవలెను.

కావలి 22—1—45 } దేవరపల్లి నారాయణమూర్తి వాది ప్లీడరు.

నెల్లూరు డి. ము. కోర్టులో

E. A. 649/44 G. Os. 242/31

వాదిగారు, వెంకటగిరి రాజాగారు

ప్రతివాది: 2. మాటుమరుగు వెంచెల్లా మైవరు గార్డియన్ తల్లి రమణమ్మ అను వారికి

పాకీల చింతవరం.

పదరు నెంబరులో వాదిగారికి సీవు చెల్లించవల సిన డిక్రీదాకికి గాను వాదిగారు జప్తిచేయించి వేలమునకు తేబడియుండు మీరాలాకు స్తిరాస్తికి కోర్టు వారు నిర్ణయించియుండు కిమ్మతు తగ్గించి వేలం వేయించవలసినదిగా కోరి వాదిగారు పిటిషన్ చేసివున్నారు. కిమ్మతు తగ్గించువిషయంలో మీకు యేమైనను ఆక్షేపణలు వున్నయెడల 8—2—45 తేది ఉ॥ 10 గం॥కు కోర్టుకు హాజరయి తెలుపుకోవలసినది. లేనియెడల మీవరోక్షమందు తీర్మానించ బడవును.

వి. వేదాంతాచారి బి.ఏ.బి.ఎల్.
వాదిగారి ప్లీడరు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. A. 650/44 G. os 322/30.

వాదిగారు: వెంకగిరిరాజాగారు

ప్రతివాదులు: 2. సూరం వెంకటక్రిష్ణయ్య వగైరా

ప్రతివాదులు 4 భాస్కర వెంకటసుబ్బారామయ్య, 18. అందాకం గోవిందురెడ్డి, 18. వుచ్చి విశ్వేశ్వ రయ్య, 19. వుచ్చి రామచంద్రయ్య, 23. అందాకం చల్లవరెడ్డి, 24. అందాకం వెంకటస్వామిరెడ్డి, 25. అందాకం గోవిందురెడ్డి, 37. చక్కరాల శీతారామయ్య, 38. ఆ. మన్నారుక్రిష్ణయ్య, 39. ఆ. చాల సుబ్రహ్మణ్యం, 40. అందాకం చల్లవరెడ్డి వురఫ్ రామవరెడ్డి, 41. ఆ. గోవిందురెడ్డి, 42. ఆ నరేపు రెడ్డి అను వారలకు.

పదదు నెంబరులో వాదిగారికి మీరు చెల్లించవల సిన డిక్రీ బాకికిగాను వాదిగారు జప్తిచేయించి యూ సునకు తేబడియుండు మీరాలాకు స్తిరాస్తికి కోర్టు వారు నిర్ణయించియుండు కిమ్మతులు తగ్గించి యూలం వేయించవలసినదిగాకోరి వాదిగారు పిటిషన్ చాలు చేసివున్నారు. కిమ్మతులు తగ్గించు విష యంలో మీకు యేమైనా ఆక్షేపణలువున్నయెడల 8—2—45 తేది వుదయం 10 గంటలకు కోర్టుకు హాజరై తెలుపుకోవలసినది. లేనియెడల మీవరోక్ష మందు తీర్మానించబడవును.

వి. వేదాంతాచారి బి.ఎ.బి.ఎల్.
వాదిగారి ప్లీడరు.



డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను, బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.

JAMUNA
HERBAL OINTMENT
CURES ANY THING ON THE SKIN POSTIVELY
SOLD ALL OVER
PISAY CHEMICALS GUNTAKUL

జమున

వనమూలికలతో తయారైన సైపూతమందు.
ఎట్టి చర్మరోగమ లన్నైనా గ్యారంటీగా
నయం చేయును.
అన్నిషాపులలోను విక్రయించబడును.
పీకే. కెమికల్స్, గుంతకల్లు.
ఏజంట్స్ : లలితా మెడికల్‌స్టోర్స్,
బ్రంకురోడ్డు. :: :: నెల్లూరు.


వెంకటేశ్వరఆయుర్వేద నిలయం
చింతలూరు
బ్రాంచి: బ్రంకురోడ్డు, నెల్లూరు.
శాస్త్రీయమైన ఆయుర్వేదవిధానము.

Grand Gola Opening
26-1-45 at your Favourite
VINAYAK
'TANSEN'
తాన్‌సేన్
Kurshid (Tani) Saigal (Tansen)
A treat for your entire family and Friends
Mis not to see.
Book your seats early
Next: "LAV-KUSH" (Telugu)
(Grnd new coloured print)



కుష్ఠు, బొల్లి
వగైరా మేహమర్దులు, పెగ. సవాయివ్యాధులకు. గ్యారంటిచికిత్స. క్యాంటాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రైటరు. వి. రెడ్డి & కో. (రిజిష్టర్డు) గోపాలపురం, కూర్పుగోదావరిజిల్లా.

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.
దివాకర బ్రదర్స్
బ్రంకురోడ్డు, :: :: నెల్లూరు.



తా శీల్దార్

"ఫొటోగ్రఫి, డైలాగ్సు, సౌండ్, బాగున్నవిగాని కథ అసహజంగా వుంది."

—పాములూరు ఆదినారాయణయ్య బి.ఏ.

ఫొటోగ్రఫీ, కొన్ని క్లోజప్పులు, హాలీవుడ్ స్టాండర్డ్లో వున్నవి. అందరూ సహజంగా నటించారు. వై. వి. రావుగారూగూడా. భానుమతి తన్ను తానే మరపిస్తుంది. సౌండు, సంభాషణలు, చాలాబాగున్నవి. హీరో వేడన్నకొరవ నారాయణరావు కొంతమటుకు తీర్చారు.

ఇక నాకు కనిపించేలోపమంతా కథాసంవిధానంలోనే. ఏచిత్రమైనా ఒకటికి రెండుమార్లు చూచినప్పుడు ఎక్కువహాయినివ్వాలి. అది గొప్పచిత్రానికుండే అధిక్యత. దీన్ని చూచినప్పుడు మొదటిదఫా తన్మయత్వంచెందినా రెండోదఫా కనిపించలేదు. దోషాలే ఎక్కువగా కనపించాయి.

దీనికి కారణం కథాసంవిధానంలోనే అసహజత వున్నదని నా యభిప్రాయం. ప్రథమ భార్యతో అత్యంత అనురాగంగావున్నభర్త మళ్లీ మరొకామెను పెళ్లి చేసుకోవడానికి తగినంత కారణం కనిపించదు. రజనీగూడా ఉత్తమ నాయికగా పోషించబడ్డది. అలాంటామె రెండోపెళ్లికి అంత సులభంగా వొప్పుకుంటుందా? పానకాలుదగ్గర డబ్బుతీసుకున్నప్పుడు కామేశాన్ని తన భర్తఅని నమ్ముతుందా? అసలు యింతటి ఉత్తమ గుణవతి భర్త ఎరుకలేకుండా రు 500లు లంచము తీసుకునే నైచ్యానికి పాల్పడుతుందా?

చెడువుంటేనేగాని మంచి ప్రకాశించదుగాన కథలోగాని, నాటకంలోగాని, చెరొకరినివృత్తించి చెడ్డను మితంగా కనుపరుస్తూ, మంచిని ప్రకాశింపజేస్తారు. చెడు మితంగాలేకుంటే, మంచిని మింగేస్తుంది సారంగధరలోవలె. కాని యిక్కడ కథలో యీ చెడ్డనుగూడా మంచిగానే చూపిస్తూ, ఆమెచేత చెడ్డపనులు చేయిస్తుండే ఎట్లా? స్వభావవిరుద్ధం గావడం తప్పు. కాకితం కరువుదినాల్లో టూకీగా రెండుముక్కల్లో సూత్రప్రాయంగాచెప్పాను. భాష్యంవ్రాయాలంటే చాలా పెరుగుతుంది.

ఇంతకూ కథవ్రాయడం తేలికపనిగాదు. హాలీవుడ్‌లోనే కథలకు కఱవొచ్చింది. నాయభిప్రాయమేమిటంటే: కథ మరొకరిచేత వ్రాయించి, తాను విమర్శించి చిత్రించినిర్మిస్తే బాగుంటుందని.

●

ఈమధ్యన నెల్లూరు కొత్తహాల్లో సూరదాసు (చింతామణి) సినిమాప్రదర్శనం అడవికాచిన వెన్నెలవలె వెలసిపోయింది. చూడని కళాపిపాసులెంతమందోవని నాచింత. సైగల్—ఖుర్షీద్ సంబంధం; చంద్రిక-చందుర్చిసివంటిది. ఆకాశేష్య మనం మరోచల్లటిలోకంలో ఓలలాడించి పోతారు. అయినా నిరాశవద్దు. రేపు 26 నుండివినాయకలో 'తానసేన్' లో వీరిద్దరు మరల మమ్ముల చూడరంతని పిలుస్తున్నారు. చక్కటి హిందీచిత్రం.

మరోమాట:-హిందీసిన్మాలు. సూరదాసు, తానసేన్, అవనాషుర్ లాంటివి చాల హైక్లాసువి. మాంచి రుచిగల్లాటివి. అటువంటి ఫిల్ములు నడిచేటప్పుడు హైక్లాసుటిక్కెట్లు తీసుకున్న పెద్దమనుష్యులుగూడ గోలచేస్తుంటారు. వాళ్ళ కర్థంకాకపోతేమానె యితరులనుగూడ అనుభవించకుండా చేస్తారు. దయచేసి యికమీద హాల్లో ఆ మాదిరిగోల మానడం బాగుటుంది.

—సారథి.

కావలి. డి. ము. కోర్టులో

Sos No. 180/44.

వాది: గంగినేని కొండపనాయుడు

ప్రతివాదులు: 1. పొర్ని రామయ్య వగైరా

వాదిపేరటకి 1 వ ప్రతివాది 11—6—41 తేదిన వ్రాయించియిచ్చిన ప్రాంసరినోటు బాబాకు అసలు ఫాయిదాలు రాబట్టుకొనుటకుగాను వాది యీదావా తెచ్చియున్నారు. సదరు దావాలో 1 వ ప్రతివాది దావా నోటీసు నిమిత్తము కోర్టువారు 12—2—45 తేదికి వాయిదావేసివున్నారు. గనుక సదరువాయిదా రోజు పగలు 10 గంటలకు 1 వ ప్రతివాది కోర్టుకు స్వయంగాగాని వకీలుద్వారాగాగాని హాజరై అతనికిగల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల ప్రతివాది పరోక్షమందు తీర్మానించబడును.

కావలి 19—1—45 } రేపూరు వెంకటసుబ్బయ్య వాది వకీలు.

నెల్లూరు డి. ము. కోర్టులో

O. S. 327/44.

R. A. Ansari Receiver in O. S. 875/43 N. D. M. C. — వాది.

4. Md. జిలానిబేగం ఫురప్ పనీనా సాహెబా

5. Md. Khader Hussani Saheb

ప్రతివాదులు:

యీనెంబర్ను 4 to 6 ప్రతివాదు లేటు అనంనర్సారెడ్డి పేరట్కి వ్రాయించి యిచ్చియుండే అడుమాన దస్తావేజాక్రిందరావలసి నాకీ రు 1942-11-0 లను రాబట్టుకొనుటకు యీ దావా వేసియున్నారు. ప్రతివాదులకు ఆక్షేపణలున్నచో 31—1—1945 దిన యీ కోర్టుకు హాజరయితెల్పుకోవలెను లేనియెడల వార్ల పరోక్షమందు తీరుమానించబడునని తెల్పడమైనది.

Nellore 22-1-45. } M. V. Subba Rao. వాది Abvocate.

నెల్లూరు డి. ము. కోర్టులో

O. S. 487/43

వాదులు: షర్ఫుద్ షాహూసేన్ ఖద్రి వగైరా

ప్రతివాదులు: షా గులాం అబ్దుల్‌ఖాదరు జీలాని వగైరా

అల్లూరు తాలూకా అన్నారెడ్డిపాలెంలో వేంచేసియుండిన హజరత్‌గారి గుమ్మటంవద్ద యాత్రికులవల్ల రాబడే చక్కెర, బెల్లం, గలాసులు రినుబండారము వగయిరాలను హజరత్‌గారి వంశీకులకు పంపకముచేయు విషయమును గురించి యీ నెంబరున దావా తేబడినందున పైకసనవారి వంశీకులు యెవరికైనను యేదైనా ఆక్షేపణలున్నయెడల పై కోర్టువారియదుట 5—2—45 తేది పగలు 10 గంటలకు హాజరై తెల్పుకోవలెను. లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును.

కనుపర్తి శంకరం వాదుల అడ్వకేటు.

నెల్లూరు డి. ము. కోర్టులో

O. S. 416-29.

వాది: వెంకటగిరి రాజాగారు

ప్రతివాదులు: 1. తోళ్లభాపా నాగమ్మ

3. రాటి సుబ్బలక్ష్మమ్మ సాకిన అగ్రహారప్పేట తా॥ నాయుడుపేట,

యీ నెంబరున వాదిగారు ప్రతివాదుల తాలూకు స్థిరాస్థిని జప్తిచేయించి యీలంపును తెచ్చినందుకు యీలంపులో పాటలు రాక యీలం నిలచిపోయినది. కాంట్రి సదరు ఆస్తికి కోర్టువారు నిర్ణయించిన ధరను తగ్గించవలసినదిగా కోరి వాదిగారు పిటీషను దాఖలు చేసికొనియున్నారు. సదరు పిటీషను 29—1—45 తేది వాయిదా అయివున్నది.

నెల్లూరు 24—1—45 } యం. వరహాచారి వాదిగారి అడ్వకేటు.



వచ్చుచున్నది!

—: నిర్మాతలు :— ఫేమస్‌సినీ అండ్ స్టార్ కంబైన్స్

మహోజ్జ్వల చిత్రము

—: నిర్మాణము — ప్రభాకర్ పిక్చర్స్ స్టుడియోస్, కొల్హాపూర్.

మాయా మచ్ఛీంద్ర

—: తారాగణం :—

❊ కన్నాంబ ❊ మాలతి

❊ గౌరీనాథశాస్త్రి ❊ శివరామ్

❊ కల్యాణి ❊ సుందరమ్మ

❊ అద్దంకి ❊ గౌరీపతిశాస్త్రి

❊ కృష్ణమూర్తి మొదలగువారు.

FAMOUS CINE & STAR COMBINES JT. PRODNS.
19- A WOODS ROAD. MOUNTROAD. MADRAS

Printer, Publisher & Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, Danduvari St, Nellore (S. I.)